Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 131 విశాఖపట్నం, 01 మార్చి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

రుషికొండ భవనాల వినియోగంపై త్వరలో నిర్ణయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): రుషికొండపై నిర్మించిన భవనాలను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై త్వరలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. రుషికొండపై నిర్మించిన భవనాలను విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రుషికొండపై 9.88 ఎకరాలలో టూరిజం ప్రాజెక్టు నిర్మించామని, గతంలో ఈ ప్రాంతంలో ఉన్న హరిత రిసార్ట్స్ స్థానే ఈ నిర్మాణాలు జరిగాయని తెలియజేశారు. అత్యంత సుందరమైన విశాఖ నగరానికి తగ్గట్లుగా ఈ భవన నిర్మాణాలు సాగాయని అమర్నాథ్ చెప్పారు. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో ఈ నిర్మాణాలు జరిగాయని ఆయన చెప్పారు. పర్యాటకంగా విశాఖను మరింత అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ భవనాలు రూపుదిద్దుకున్నాయని మంత్రి అమర్నాథ్ వివరించారు. ఈ భవన నిర్మాణాలకు అనేక అడ్డంకులు కల్పించేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులు అనేక కుట్రలు పన్నాయని, సీనియర్ ఐఏఎస్ అధికారి ముత్తంశెట్టి కృష్ణారావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తదితరులు ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్టును పూర్తిచేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ను పూర్తిస్థాయి అనుమతులతో పూర్తి చేసామని ఆయన చెప్పారు. విశాఖ పట్టణం రాజధానిగా చేయాలని సంకల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ విషయమై ఇప్పటికే ముగ్గురు

(మిగతా 2లో)

దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం కుదురుతుందా?

ఎప్పటి నుంచో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష కొనసాగుతోందనే విమర్శలు ఉన్నాయి. దేశానికి ప్రధానమంత్రిగా చేసే అవకాశం ఇప్పటివరకు కేవలం ఇద్దరు దక్షిణ భారతీయులకే దక్కింది. వీరిలో ఒకరు పీవీ నరసింహారావు కాగా, మరొకరు దేవెగౌడ. పీవీ ఐదేళ్లు పదవిలో ఉండగా దేవగౌడ కేవలం ఏడాది పాటే ప్రధానిగా ఉన్నారు.

ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దేశానికి దక్షిణాది రాష్ట్రాల నుంచే ఎక్కువ ఆదాయం వస్తుందని కానీ కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు మాత్రం దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారతదేశానికే అత్యధికంగా ఉంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

వాస్తవానికి దేశ రెండో రాజధానిగా దక్షిణ భారతదేశం నుంచి ఒక నగరం ఉండాలనే డిమాండ్లు కూడా ఉన్నాయి. బీఆర్ అంబేద్కర్ సైతం దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి తలెత్తకుండా దేశ రెండో రాజధానిని దక్షిణ భారత రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ నేపథ్యంలో బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే దక్షిణాది రాష్ట్రాలలో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎంపీ సురేశ్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా వైరల్ అయ్యాయి.

ఈ నేపథ్యంలో దేశ ఏభజన వ్యాఖ్యలు చేసిన కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎంపీ టీకే సురేశ్ పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ధ్వజమెత్తారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీతారామన్ దక్షిణ భారత రాష్ట్రాలకు నిధుల కేటాయింపుపై వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.

నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘానికి కట్టుబడి ఉంటుందన్నారు. దాని పాత్ర అంతవరకే పరిమితమని తెలిపారు. ఒక వేళ నిధులు పొందాలనుకుంటే ఆర్థిక సంఘానికి రాష్ట్రాలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి

(మిగతా 2లో)

జగన్ అక్రమాస్తుల విచారణ కేసు వాయిదా

జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ గడువును తెలంగాణ హైకోర్టు పొడిగించింది. ఏప్రిల్ 30లోగా డిశ్చార్జి పిటిషన్లను తేల్చాలంటూ సీబీఐ కోర్టును ఆదేశించింది. ఈ మేరకు తాజాగా గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తమపై దాఖలైన అక్రమాస్తుల కేసుల నుంచి తప్పించాలంటూ జగన్ సహా మిగతా నిందితులు దాఖలు చేసిన 130 డిశ్చార్జి పిటిషన్లను సీబీఐ కోర్టు విచారిస్తోంది. ఈ విచారణ నుదీర్ఘకాలంగా కొనసాగుతుండడంతో తెలంగాణ హైకోర్టు కల్పించుకుంది. ఏప్రిల్ 30 లోపు విచారణ పూర్తి చేసి డిశ్చార్జి పిటిషన్లపై తీర్పు వెలువరించాలని సీబీఐ కోర్టుకు సూచించింది.

(మిగతా 2లో)

వైసీపీ ఈసారి ఎన్నికల్లో దొంగ ఓట్లనే నమ్ముకుంది: పురందేశ్వరి

ఏపీలో ఐదేళ్లుగా దోపిడీ పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వం ఈసారి ఎన్నికల్లో దొంగ ఓట్లనే నమ్ముకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. తిరుపతి లోక్ సభ ఉప ఎన్నిక సమయంలో ఆ పార్టీ చేసిన అక్రమాలే అందుకు నిదర్శనమని అన్నారు. ఒక్క తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలోనే 35 వేల నకిలీ ఓటరు కార్డులు తయారు చేశారంటే ఇంతకంటే అన్యాయం ఉంటుందా? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండి పడ్డారు. ఇలాంటి చర్యల ద్వారా ఎన్నికల సంఘాన్ని ధిక్కరించడం తప్ప మరొకటి కాదు అని వ్యాఖ్యానించారు.

విజయవాడలో గురువారం నిర్వహించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు, పార్టీ మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రం నిధులు ఇస్తున్నప్పటికీ, అన్ని తామే చేస్తున్నామని వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పురందేశ్వరి పార్టీ నేతలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ బలమైన శక్తిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

"రాష్ట్రంలో అవినీతి పెచ్చుమీరి పోయింది. ఆ అవినీతి భారం ఇవాళ ప్రజలపై పడుతోంది. ఇష్టం వచ్చినట్టు పన్నులు పెంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం 22 లక్షల ఇళ్లు కేటాయించింది. గత ప్రభుత్వం

(మిగతా 2లో)

26 నుంచి సింహగిరిపై శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం

సింహాచలం, (విశాఖ సమాచారం): దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 26 నుంచి శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం అష్టమహోత్సవం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి భక్తుల సౌకర్యార్థం సింహగిరి పై గురువారం ప్రత్యేక సమాచార కేంద్రాన్ని ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తి ధర్మకర్తల మండలి సభ్యులు గురువారం ప్రారంభించారు. తొలుత సమాచార కేంద్రానికి ఆలయ అర్చక పరివారం ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపింది. అనంతరం టిక్కెట్ల విక్రయాలను ఈవో శ్రీనివాస్ మూర్తి ధర్మకర్తల మండలి సభ్యులు ప్రారంభించారు. తొలి టిక్కెట్‌ను శ్రీనివాస్ మూర్తి కొనుగోలు చేశారు. అనంతరం ఈఓ శ్రీనివాస్ మూర్తి పాత్రికేయులతో మాట్లాడుతూ 2018 తర్వాత సింహగిరిపై సుదర్శన నారసింహ మహా యజ్ఞం ప్రారంభించడం తమ పూర్వ జన్మ సుకృతముగా భావిస్తున్నామన్నారు. లోక కళ్యాణార్థం చేపట్టే ఈ యాగంలో భక్తులు పాల్గొని, స్వామి కరుణ కటాక్షాలు పొందాలని ఈవో ఆకాంక్షించారు. ప్రతిరోజు 500 మంది దంపతులు ఏక కాలములో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. యాగం టిక్కెట్

(మిగతా 2లో)

ఏయూకు రెండు అంతర్జాతీయ పేటెంట్‌లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండు అంతర్జాతీయ పేటెంట్‌లు సాధించింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్సు స్టీఫెన్, ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, కె.వెంకట లక్ష్మిలు 'మెషీన్ లెర్నింగ్ ఆధారితంగా బయో మెడికల్ ఇమేజ్ విశ్లేషణ చేసి ఖచ్చితంగా వ్యాధి నిర్ధారణ చేసే విధానాన్ని అభివృద్ధి చేసినందుకు పేటెంట్ మంజూరు అయింది. మెషీన్ లెర్నింగ్ సహాయంతో ప్రారంభదశలోనే వ్యాధినిర్ధారణ చేయడం వలన రోగికి అవసరమైన చికిత్సను సకాలంలో అందించి స్వస్థత చేకూర్చడం సాధ్యపడుతుంది. తొలుత ఇండియాలోని పేటెంట్ ఆఫీస్ దీనిని పబ్లిష్ చేయగా, తాజాగా సౌతాఫ్రికా దేశం పేటెంట్ గ్రాంట్ అందించింది. ఏయూ అంబేద్కర్ చైర్ గత 6 నెలలుగా ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల మధ్య ఫీల్డ్ విజిట్ చేసి సేకరించిన డేటాను దీనితో అనుసంధానం చేయడం జరుగుతుంది.

అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్సు స్టీఫెన్, ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, ఇనకోటి రవి కుమార్‌లు అత్యంత ప్రాధాన్యత, గోప్యత కలిగిన సమాచారాన్ని నెట్‌వర్క్ ఆధారితంగా పంపే సమయంలో ప్రత్యేకమైన కోడ్‌ని ఉపయోగించి సురక్షితంగా సమాచారాన్ని పంపే విధానాన్ని అభివృద్ధి చేసినందుకు పేటెంట్ లభించింది. రక్షణ రంగంలో, బ్యాంకింగ్ లావాదేవీలు, పరిశ్రమలు, ప్రభుత్వానికి సంబంధించిన వివిధ ప్రముఖమైన సమాచారాలను పంపడానికి ఈ సాంకేతికత ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది.

ఏయూ నూతనంగా రెండు అంతర్జాతీయ పేటెంట్‌లు సాధించడం పట్ల ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం పేటెంట్‌లు సాధించడంలో ముందుందని, భవిష్యత్తులో వీటి సంఖ్య మరింత పెరగాలన్నారు. ముఖ్యంగా

(మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
దేవదాయ-ధర్మదాయ శాఖ
శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం
ఇంద్రకీలాద్రి, విజయవాడ.
అందరికీ
శుభ ఆహ్వానం

అవధాన సరస్వతీ పీఠాధీశ - బృహత్ ద్విసహస్రావధాని
బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణి శర్మ వారిచే
శ్రీదుర్గా సౌందర్యలహరి మహాశతావధానం
ది.26.02.2024, సోమవారము నుండి ది.01.03.2024, శుక్రవారం వరకు
సమయం : ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు
మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు.
వేదిక : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ.
సదా శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల సేవలో...
కర్నాటి రాంబాబు
చైర్మన్ ధర్మకర్తలమండలి
కె.ఎస్.రామరావు
కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయిలు)

రుషికొండ భవనాల వినియోగంపై త్వరలో నిర్ణయం

అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారని, ఈ భవనాలను పూర్తిగా పర్యాటకం కోసం వినియోగించాలా? లేదా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉపయోగించాలా? అన్న అంశంపై త్వరలోనే స్పష్టత వస్తుందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం కుదురుతుందా?

ఉంటుందని చెప్పారు. ఆర్థిక సంఘం ఒప్పుకుంటే అప్పుడు నిధులు మంజూరు అవుతాయన్నారు.

దేశంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కో బలం ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలను వేరుగా పరిగణించలేమని స్పష్టం చేశారు. వాటన్నింటిని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని హెచ్చరించారు.

దక్షిణాది రాష్ట్రాలు ఇండెక్స్‌లో మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. డీకే సురేశ్ ఒక బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ దేశ విభజన డిమాండ్ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యలు తప్పు అని వ్యాఖ్యానించారు.

కాగా డీకే సురేశ్ చేసిన దేశ విభజన వ్యాఖ్యలపై ఇటీవల పార్లమెంట్ దద్దరిల్లింది. సురేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని వెల్లడించారు. విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని స్పష్టం చేశారు.

జగన్ అక్రమాస్తుల విచారణ కేసు వాయిదా

ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసులపై విచారణ జరిగిన సమయంలో జగన్ కు సంబంధించిన 20 కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లను 2 నెలల్లో ముగించాలని డిసెంబరు 15న సీబీఐ కోర్టును హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుల్లో పెద్ద సంఖ్యలో ఉన్న రికార్డులను పరిశీలించాలని, సాక్షుల వాంగ్మూలాలు సేకరించాలని సీబీఐ కోర్టు పేర్కొంది. విచారణ తుది దశకు చేరిందని, సుమారు 13వేల పేజీల డిక్టేషన్ సిద్ధంగా ఉందని సీబీఐ కోర్టు తెలిపింది. మరికొంత సమయం కావాలని కోరడంతో తెలంగాణ హైకోర్టు అనుమతించింది.

వైసీపీ ఈసారి ఎన్నికల్లో దొంగ ఓట్లనే నమ్ముకుంది: పురందేశ్వరి

నిర్మించిన 3 లక్షల టిడ్కో ఇళ్లను కూడా ఇవ్వలేని స్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం ఉంది.

కట్టిన ఇళ్లు కూడా నాసిరకంగా ఉంటున్నాయి. నెల్లూరు వద్ద పిల్లర్లు కూడా లేకుండా బీమ్‌ల పైనే ఇళ్లు కట్టారు. పునాదుల వద్ద బీమ్‌ల కింద చేయి పెడితే, చేయి ఇట్నుంచి అటు వచ్చేస్తోంది. పేదల జీవితాలతో ఏ రకంగా ఆడుకుంటున్నారో గమనించాలి.

శుద్ధమైన తాగునీటిని ఇంటింటికీ అందజేయాలని కేంద్రం జల్ జీవన్ పథకం ద్వారా వేలాది కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుంటే, ఎన్ని ఇళ్లకు మీరు కుళాయి కనెక్షన్లు ఇచ్చారు?'' అని పురందేశ్వరి ప్రశ్నించారు.

26 నుంచి సింహగిరిపై శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం

3000 రూపాయలుగా నిర్ణయించామన్నారు. దంపతులు ఈ యాగంలో పాల్గొనాల్సి ఉంటుందని వారికి అన్ని రకాల సదుపాయాలు ఆలయ వర్గాలు కల్పిస్తాయన్నారు. ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లో టికెట్స్ విక్రయం జరుగుతుంది అన్నారు. ఇందుకోసం దాతల సహకారం తీసుకుంటున్నామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు వెంకట రమణా చార్యులు ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు దినేష్ రాజు, శ్రీదేవి వర్మ, శ్రీదేవి రామలక్ష్మి, రాజేశ్వరి, ఏఈవోలు భ్రమరాంబ, పాలూరి నర్సింగరావు, దాతలు బోకం శ్రీనివాస్, సాయి కుమార్ ఈ ఈ లు శ్రీనివాస రాజు, రాంబాబు, పర్య వేక్షకులు వెంకటరమణ పిఆర్ఓ దమ్ము అప్పల నాయుడు తదితరులంతా పాల్గొన్నారు. వేద పండితులు, అర్చకులు అధ్యాపకులు, సిబ్బంది ఏర్పాట్లు చేసారు.

ఏయూకు రెండు అతర్జాతీయ పేటెంట్‌లు

పరిశోధకులు ఈ దిశగా ఆలోచన చేయాలని, తాము చేసే సూతన పరిశోధనలు, ఫలితాలు, ఆవిష్కరణలకు ఏయూలోని ఐపిఆర్ చైర్ సహాయంతో పేటెంట్‌లకు దరఖాస్తు చేయాలని సూచించారు.

ఏయూ అంబేద్కర్ చైర్ నుంచి తొలిసారిగా రెండు అంతర్జాతీయ పేటెంట్‌లను సాధించామని రిజిస్ట్రార్, ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. సోషల్ సైన్సెస్, ఇంజనీరిగ్ రంగాలకు మిళితం చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ దిశగా అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహణ, పరిశోధనలు, పేటెంట్‌లు సాధన దిశగా పనిచేస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారిగా ఏయూలోని అంబేద్కర్ చైర్ పేరుతో రెండు పేటెంట్‌లను సాధించామన్నారు. ఇది ఏయూకు జాతీయ స్థాయిలో గుర్తింపును తెస్తుందన్నారు. అంబేద్కర్ చైర్ రెండు పేటెంట్ గ్రాంట్‌లు సాధించడం పట్ల అంబేద్కర్ ఫౌండేషన్ అధికారులు ఏయూను అభినందించారు.

'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ నారా భువనేశ్వరిని పుష్ప గుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

యూఎస్ సోయాబీన్ ఎక్సపోర్ట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భారతదేశంలో 'సోయా ఎక్సలెన్స్ సెంటర్' ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యుఎస్(యు.ఎస్.) సోయాబీన్ ఎక్స్పోర్ట్ కౌన్సిల్ భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్‌ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది భారతీయ ఆహారం మరియు వ్యవసాయ రంగాలకు మద్దతు ఇవ్వడానికి ప్రారంభ-వృత్తి మధ్యతరగతి ప్రోటీన్ నిపుణులను లక్ష్యంగా చేసుకుంది. 'స్థిరమైన వృద్ధి. వ్యవసాయ వ్యాపారంలో ఉద్యోగులు మరియు యజమానులకు విద్యాభివృద్ధిని పెంపొందించడానికి, తద్వారా నైపుణ్యం మరియు సామర్థ్యాలను పెంపొందించడానికి SEC రూపొందించబడింది.

ప్రపంచ జనాభా 10 బిలియన్లకు చేరుకోవడంతో 20311 నాటికి గ్లోబల్ ప్రోటీన్ డిమాండ్ 15% పెరుగుతుందని అంచనా వేయబడింది, ఆహారం మరియు వ్యవసాయ రంగాలు మానవ చరిత్రలో అతిపెద్ద ఆహార ఉత్పత్తి సవాళ్లలో ఒకటిగా ఉన్నాయి. ఈ పరిస్థితి సమానంగా ముఖ్యమైన విద్యా సవాలును అందిస్తుంది. భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రారంభించడం అభివృద్ధి చెందుతున్న అవసరాలకు ప్రతిస్పందనగా ఉంది మరియు యువత భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడానికి వారి నైపుణ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే 'స్కిల్స్ ఇండియా' చొరవతో సజావుగా సమలేఖనం చేయబడింది.

USSEC యొక్క ప్రపంచవ్యాప్తంగా ఉన్న సోయా ఎక్సలెన్స్ సెంటర్‌ల నెట్‌వర్క్ ఏకీకృత ప్రయోజనాన్ని పంచుకుంటుంది: భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో కమ్యూనిటీల ఆరోగ్యం మరియు పోషణను మెరుగుపరచడం. శ్రామికశక్తి అభివృద్ధి మరియు శిక్షణ ద్వారా ఆహార మరియు వ్యవసాయ సరఫరా గొలుసులలో వ్యాపారాల సామర్థ్యం మరియు మార్కెట్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం ద్వారా ఇది సాధించబడుతుంది.

భారతదేశంలోని SEC పౌల్ట్రీ, ఫీడ్ మిల్లింగ్, ఆక్వాకల్చర్ మరియు సోయా ఫుడ్ అండ్ పానీయాల ప్రాసెసింగ్ వంటి రంగాలను కవర్ చేసే శిక్షణ అవకాశాలను అందిస్తుంది. ఈ ప్రాంతాలు పాల్గొనేవారికి మాడ్యులర్, ఆన్-డిమాండ్ శిక్షణ వనరులు, లైవ్ సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు మరియు USSEC యొక్క విస్తృతమైన అంతర్జాతీయ నెట్‌వర్క్ నుండి పరిశ్రమ నిపుణుల సంపదకు కొనసాగుతున్న యాక్సెస్‌ను అందించడంపై దృష్టి సారించాయి.

ఇండియా-యుఎస్ అగ్రికల్చరల్ సినర్జీ సమ్మిట్‌లో భారతదేశంలో SECని ప్రారంభించడం ద్వారా, USSEC, ఇల్లినాయిస్ సోయాబీన్ అసోసియేషన్ మరియు సౌత్ డకోటా సోయాబీన్ చెక్‌ఆఫ్ వంటి దాని పెట్టుబడి సభ్యులతో కలిసి ప్రపంచాన్ని పోషించే వారి మనస్సులను పోషించే దాని లక్ష్యం పట్ల దాని నిబద్ధతను ప్రదర్శిస్తుంది. తరువాతి తరం వ్యవసాయ వృత్తి నిపుణులు 'రేపు పరిష్కర్తలు' అని కూడా పిలుస్తారు.

హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డొమెస్టిక్ డిపార్చర్‌లో మరో అద్భుతమైన లాంచ్‌ను ప్రారంభించి ఎస్ కాల్మ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలోని విమానాశ్రయాల్లో ఆతిథ్యం, విలాసవంతమైన సౌకర్య అనగానే మనకు గుర్తుకు వచ్చేది ఎన్ కాల్మ్ హాస్పిటాలిటీ. ఇంకా చెప్పాలంటే ఎన్ కాల్మ్ హాస్పిటాలిటీ ఆతిథ్యం, విలాసవంతమైన సౌకర్యం అనే పదాలకు పర్యాయపదంగా మారింది. ఇప్పటికే అద్భుతమైన లాంచ్ సర్వీసుల్ని విమానాశ్రయాల్లో అందిస్తున్న ఎన్ కాల్మ్ హాస్పిటాలిటీ ఇప్పుడు హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరో అత్యాధునిక మరియు అద్భుతమైన లాంచ్‌ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఈ విమానాశ్రయంలో డొమెస్టిక్ డిపార్చర్స్, లెవెల్ E దగ్గర ఉంటుంది. సందర్శకులు మరియు ప్రయాణీకుల కోసం, అందరూ ఊహించిన దానికంటే అద్భుతంగా, సౌకర్యవంతంగా టాప్-టైర్ సౌకర్యాలతో రౌండ్-ది-క్లాక్ సేవలను అందించేందుకు సిద్ధంగా ఉంది.

డొమెస్టిక్ డిపార్చర్స్ మధ్యలో ఉన్న ఎన్ కాల్మ్ యొక్క కొత్త లాంజ్ 1794 చదరపు మీటర్ల (19310 చదరపు అడుగులు) విస్తీర్ణంలో 442 మంది అతిథులకు వసతి కల్పిస్తుంది. 24 గంటల కార్యకలాపాలు, కాంప్లిమెంటరీ వై-ఫై, లాంజ్ బేలు, పూర్తిగా పనిచేసే బార్, వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్లు, డైనింగ్ ఏరియా, షవర్లు, లైవ్ స్టేషన్లు మరియు ప్రత్యేక పిల్లల ఆట స్థలం వంటి సౌకర్యాలతో ఈ లాంజ్‌ని సిద్ధం చేశారు. ప్రతీ ఒక్క ప్రయాణికుని విభిన్న అవసరాలను తీరుస్తుంది ఈ లాంజ్.

ఈ లాంజ్‌లో అత్యాధునికమైన సౌకర్యాలున్నాయి. అంతేకాకుండా అన్ని వసతులు ఉన్నాయి. తద్వారా ప్రయాణం చాలా ఆనందంగా, సరదాగా మారిపోతుంది. అంతేకాకుండా ఈ లాంచ్‌లో ప్రయాణికులు మా పాకశాస్త్ర నిపుణులచే శుచిగా, శుభ్రంగా తయారు చేసే వివిధ రకాల వంటకాలను హాయిగా ఆస్వాదించవచ్చు. ఇక్కడ ప్రయాణికులు విభిన్న రకాల రుచులను ఆస్వాదించవచ్చు. ఆహారం మరియు పానీయాలతో పాటు బఫ్ కూడా ఇక్కడ సిద్ధంగా ఉంటుంది. ప్రయాణికులు రిఫ్రెష్ పానీయాలను రౌండ్ ద క్లాక్ ఆస్వాదించవచ్చు. ప్రయాణికులు వారి ప్రయాణంతో వారి రోజువారీ కార్యాలయ వ్యవహాహాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవచ్చు. ఇందుకోసం ఇక్కడ ప్రైవేట్ మీటింగ్ రూమ్స్ అందుబాటులో ఉంటాయి.

ఈ సందర్భంగా ఎన్ కాల్మ్ హాస్పిటాలిటీ సీఈఓ వికాస్ శర్మ మాట్లాడుతూ "హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మా కొత్త లాంజ్ ప్రారంభోత్సవం ద్వారా ప్రయాణికులకు అసాధారణమైన ఆతిథ్యాన్ని అందించాలన్న మా నిర్విరామ దృష్టికి నిదర్శనం. హైదరాబాద్ అంటేనే విభిన్న సంస్కృతి సంప్రదాయాల సమ్మిళితం.

శుక్రవారం 01-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

తిథి	: బ. షష్ఠి తె. 03.11
నక్షత్రం	: స్వాతి ఉ. 09.12
వర్జ్యం	: ప. 03.04 ల 04.45

ఘనంగా వేల్పులవీధి శ్రీ షిర్డీ సాయినాధుని 30వ వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని వేల్పుల వీధిలో గల శ్రీ షిర్డీ సాయినాధ్ సేవా సమితి మరియు సంస్థానం స్థాపించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న వార్షికోత్సవ సంబరాలలో భాగంగా విశాఖ జిల్లా తెదేపా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు శ్రీ షిర్డీసాయి బాబాని బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు రత్నాకర్ దంపతులను సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. బాబా తీర్థ ప్రసాదములు అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా లోకకళ్యాణార్థం ఆలయ మండపంలో గణపతి పూజ, మండపారాధన, లక్ష్మీ, సరస్వతి, బాబా వార్లకు 10వేల 108 పెన్నులతో విశేష పూజలు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. బాబా మూల విరాట్‌కు సహస్ర పుష్పార్చన, దత్త హోమం, మధ్యాహ్న హారతి తదితర పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థానం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ సంస్థానంలో ఇప్పటివరకు షిర్డీ సాయినాధునికి అన్నాభిషేకం, లక్ష విభూది అర్చన, లక్ష కుంకుమార్చన, లక్ష బిల్వార్చన, లక్ష తులసి అర్చన, సహస్ర కలశాభిషేకాలు, 108 అష్టోత్తర శత సాయి వ్రతాలు తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారన్నారు. ఈ వేడుకలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన సంస్థానం సభ్యులను అభినందించారు. భక్తులంతా ఈ వేడుకలలో పాల్గొని బాబాను దర్శించుకుని వారి ఆశీస్సులు అందుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దుల వేణుకుమార్, తోలేటి బుచ్చిబాబు, మత్స్యలింగం, విశ్శు, కొత్త గోపాలకృష్ణ, యల్లపు శ్రీనివాస్, ఆడారి రవికుమార్, మొల్లి రమణబాబు, దాడి శ్రీను, రేబాక ఇంద్రకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సర్క్యూట్ టూరిజం బస్సులను ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటికప్పుడు వివిధ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు.

నోవాటెల్ ఎదురుగా నున్న బీచ్ రోడ్డులో పర్యాటక శాఖ ఏర్పాటుచేసిన 12 సర్క్యూట్ టూరిజం బస్సులను పర్యాటక శాఖ మంత్రి గురువారం ఉదయం రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు.విజయవాడలో మరో 6 బస్సులను దేవాదాయ శాఖ మంత్రి ప్రారంభించినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిసంస్థ యాత్రికులకు వారి ప్యాకేజీ టూర్లు మరియు సర్క్యూట్లు, హోటళ్లు మరియు దర్శన సదుపాయం ద్వారా యాత్రికులకు అత్యంత సంతృప్తికరంగా సౌకర్యాలను అందిస్తోందని అన్నారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, రాష్ట్రంలోని చాలా ముఖ్యమైన / చారిత్రాత్మక దేవాలయాలను అనుసంధానం చేయడం ద్వారా, వారి పవిత్ర, విశ్వాస మరియు ఆధ్యాత్మిక పర్యాటక సేవలను మరియు నాణ్యమైన పర్యాటక సేవలను మెరుగుపరచాలని యోచిస్తోందని తెలిపారు. నాణ్యమైన పద్ధతుల ద్వారా మెరుగైన సేవలను అందించడానికి, M/s. పిల్‌గ్రిమ్ పాత్‌వేస్ టూరిజం ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో 2023 నవంబర్‌న 5 ఏళ్ల కాలానికి టెండర్ల ప్రక్రియ ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, సహ-బ్రాండింగ్ ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని చెప్పారు.

దేవాదాయశాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థలు సాంకేతికముగా కూడా సమన్వయం పరచుకొని భక్తులకు కావలసిన శీఘ్ర దర్శనము, విశేష పూజ టిక్కెట్లు, అభిషేకము, వ్రతములు మొదలగు అన్ని రకముల టిక్కెట్లను భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.తద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిసంస్థ, తన పర్యాటక ప్యాకేజీలను మెరుగుపరచుకోవడంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలలో యాత్రికులకు మెరుగైన నాణ్యతా సేవలను అందిస్తోందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిసంస్థ, M/s. పిల్ గ్రిమ్ పాత్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సమన్వయముతో రాష్ట్రంలో పవిత్ర, విశ్వాస మరియు ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి ఈ క్రింది పనులను చేపట్టిందన్నారు. వాటి వివరాలు

1. తిరుమల, శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం, అరసవల్లి, శ్రీకూర్మం, అమరావతి, భీమవరం, దాక్షారామం, సామర్లకోట, పిఠాపురం మొదలైన ప్రసిద్ధ ఆలయాలను అనుసంధానం చేస్తూ 18 నిత్యకృత్యమైన ప్యాకేజీ పర్యటన నిర్వహణ (ప్యాకేజీ పర్యటనలు అనుబందంలో చేర్చబడ్డాయి)

2. సాధారణ పర్యటన ప్యాకేజీలతో పాటు, కో-బ్రాండింగ్ ఏజెన్సీ, యాత్రికులు కోరుకున్న విధంగా అనుకూలీకరించిన ప్యాకేజీలను అందజేస్తోంది. వారికి నచ్చిన ముఖ్యమైన దేవాలయాలను మరియు తిరుమలలో బ్యాక్ ఎండ్ సర్వీస్‌లను అనుసంధానం చేస్తోంది. అనుకూలీకరించిన ప్యాకేజీలలో అరకు, బొర్రా గుహలు మొదలైనవాటిని అనుసంధానం చేసే పర్యావరణ పర్యాటకం కూడా ఉన్నాయి.

3. సహ-బ్రాండింగ్ ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిసంస్థ యొక్క బస్సులు, హోటల్స్, బోటింగ్ మొదలైన అందుబాటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆస్తులకు బుకింగ్‌లో అధిక ప్రాధాన్యతను కల్పించనుంది.

4. హై ఎండ్ ప్లాట్ ఫారమ్, పవిత్ర, విశ్వాస మరియు ఆధ్యాత్మిక / యాత్రికుల పర్యాటక మరియు ఇతర సేవలు అందించుట కొరకు రూపొందిచబడి అభివృద్ధి చేయబడింది.

5. కో-బ్రాండింగ్ ఏజెన్సీతో కలిసి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిసంస్థ, రాష్ట్రస్థాయి పవిత్ర. విశ్వాస మరియు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి పెంచాలని యోచిస్తోంది.

ప్యాకేజీ టూర్ పేరు మరియు అనుసంధానం చేయబడిన దేవాలయాలు/ స్థలాలు

1.విజయవాడ- అమరావతి మంగళగిరి పొన్నూరు బాపట్ల సూర్యలంక బీచ్. 2.విజయవాడ - గుంటూరు - శ్రీశైలం త్రిపురాంతకం - కోటప్పకొండ. 3.హైదరాబాద్ - శ్రీశైలం 4. కర్నూలు - శ్రీశైలం. 5. విశాఖపట్నం నగర పర్యటను 6. కర్నూలు- అహోబిలం - మహానంది శ్రీశైలం- కర్నూలు. 7. కర్నూలు- యాగంటి- మహానంది శ్రీశైలం కర్నూలు 8. కర్నూలు- మంత్రాలయం కర్నూలు, 9. విజయవాడ - శ్రీశైలం యాగంటి మహానంది- విజయవాడ. 10. విజయవాడ - అమరావతి - భీమవరం- పాలకొల్లు- ద్రాక్షారామం- పిఠాపురం - విజయవాడ. 11. విశాఖపట్నం- అరకు విశాఖపట్నం. 12. విశాఖపట్నం- అరసవల్లి శ్రీకాకుళం, రామబాణం. 13. విశాఖపట్నం- అరసవల్లి - శ్రీకూర్మం - విశాఖపట్నం. 14. రాజమహేంద్రవరం - దాక్షారామం పిఠాపురం- అన్నవరం - రాజమహేంద్రవరం. 15.విజయవాడ- ద్వారకా తిరుమల మడ్డి ఆంజనేయస్వామి గుడి విజయవాడ. 16.కడప- అహోబిలం మహానంది- శ్రీశైలం- కడప. 17.కడప - యాగంటి మహానంది శ్రీశైలం కడప. 18.కడప - గండి కదిరి- లేపాక్షి - కడప.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, కె.రవిబాబు, ఏపీటిడిసి చైర్మన్ డా. ఎ. వరప్రసాద్ రెడ్డి, జెడ్.పి.ఛైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ కె. కన్నబాబు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 01-03-2024

పురాతన భాష ఏది?

నేను పరమాచార్య స్వామివారి దర్శనానికి మొదటిసారి త్రిమఠానికి వెళ్ళినప్పుడు అక్కడ నలుగురు విదేశీయులు ఉన్నారు. ఒక ఇజ్రాయిలి, ఒక ఇటలీయుడు, ఒక జర్మనీయుడు, ఒక ఆంగ్లేయుడు. వారు 'పాశ్చాత్య మరియు తూర్పు ఆసియాలో ఆత్యంత ప్రాచీన భాషలు' అనే అంశంపై పి.హెచ్.డి చేయడానికి వచ్చారు. పాశ్చాత్య విభాగంలో లాటిన్, హీబ్రూ మరియు గ్రీకు భాషలుబీ తూర్పు ఆసియా విభాగంలో సంస్కృతము మరియు తమిళము అధ్యయనం చేస్తున్నారు.

మహాస్వామి వారు అనుష్ఠానం కొరకు లోపలికి వెళ్ళారు. వారు స్వామివారి ఫోటో తీయాలనుకున్నారు కాని సహాయకులు ఒప్పుకోలేదు. వారు ఉదయం నుండి ఒక చెట్టు నీడన నిలుచున్నారు. స్వామివారి పూజ ఎంత సేపటికి అవుతుంది అని సేవకులను అడిగారు కాని వారికి సరైన సమాధానం దొరకలేదు.

మహాస్వామి వారు పది నిముషాలలో బయటకు వచ్చారు. మేమందరమూ వెళ్ళి సాష్టాంగం చేసాము. మెదలో కెమరా తగిలించుకున్న వ్యక్తివైపు చూసి మహాస్వామి వారు ఫోటాలు తీసుకోండి అన్నట్లు సైగ చేసారు. మూడు చిత్రాలకు అనుమతి ఇచ్చి నాలుగ చిత్రం తీస్తుండగా ఆపమన్నారు. వారి రాకకు కారణం అడిగారు. వారు వచ్చిన ఉద్దేశమును వివరించారు.

మహాస్వామి వారు వారితో, "ఏది అత్యంత ప్రాచీన భాష అని మీరు ఒక నిర్ధయానికి వచ్చారా?" అని అడిగారు.

"పాశ్చాత్య భాషలలో హీబ్రూ చాలా ప్రాచీనమైనది. కాని తూర్పు ఆసియాలో సంస్కృతము తమిళము రెండు ప్రాచీనమైనవి అని అందరూ అంటున్నారు. మాకు అనుమానం వచ్చి మీ వద్దకు వచ్చాము" అని ఇజ్రాయిలీ చెప్పాడు.

అందుకు మహాస్వామి వారు "పీటనిట్టికంటే ప్రాచీనమైన భాష ఒకటి ఉంది. అది వైదిక భాష. సంస్కృతము హీబ్రూ కూడా దాని నుండే వచ్చాయి" అని అన్నారు. "హీబ్రూ లో పునర్జన్మ గురించి ఒక శ్లోకం ఉంది. దాన్ని మొత్తం చెప్పగలవా?" అని ఇజ్రాయిలీని అడిగి మొదటి రెండు పదాలు ఎత్తిచ్చారు.

అతను మూడు నాలుగు నిముషాలపాటు దాన్ని చెప్పాడు. స్వామి వారు చుట్టూ చూసి, అక్కడున్న పిల్లలతో "మీరు బుగ్వేదం చదువుకున్నారా? ఈ శ్లోకాన్ని చెప్పగలరా?" అని అడిగారు.

ఆ పిల్లలు ఐదు నిముషాలపాటు ఉచ్చరించారు. స్వామి వారు నాతో "ఈ పిల్లలు చెప్పినది వారికి అర్థమైందేమో అడుగు?" అన్నారు.

నలుగురు ఏమి మాట్లాడలేదు. స్వామి వారు ఆ పిల్లలవైపు తిరిగి "ఇతను హీబ్రూలో చెప్పినది మీకు అర్థంచేతగా అర్థమై ఉండదు" అని అన్నారు.

మరలా నావైపు తిరిగి, "ఆ ఇజ్రాయిలీతో చెప్పు అతను చెప్పినది ఈ పిల్లలు చెప్పినది రెండూ ఒక్కటేనని" అని అన్నారు. నేను అతనితో, "నువ్వు చెప్పిన శ్లోకం ఆ పిల్లలు చెప్పిన శ్లోకం రెండూ 'ఉచ్చారణలలో' ఒక్కటే అని స్వామివారు చెప్పున్నారు" అని చెప్పాను.

"ఏమిటి? కేవలం 'ఉచ్చారణలలో' మాత్రమే కాదు 'అక్షరాలలో' కూడా రెండూ ఒక్కటే" అని నా మాటలను సరిచేసారు.

ఈ విషయాన్ని నిరూపిస్తానని ఒక కలం కాగితం ఇమ్మనారు. "వేదాలలో భూగోళం 32 భాగాలుగా విభజించబడింది అని చెప్పబడింది. ఈ 32 భాగాలలోని ప్రతి భాగంలో వేదాక్షరాలు ఎలా మార్పు చెందాయి ఎలా ఉచ్చరింపబడతాయి అని కూడా చెప్పబడింది". వచ్చిన ఆ నలుగురిని వారి ఏ ప్రాంతం వారో కనుక్కుని ప్రతి వేదాక్షరం వారి ప్రాంతాలలో ఎలా మార్పు చెందింది అనే విషయం చెప్పారు. ఆ పిల్లల్ని బుగ్వేదం నుండి మళ్ళా ఒక శ్లోకం చెప్పమని ఆ శ్లోకంలోని ప్రతి అక్షరం వారి వారి ప్రాంతంలో ఎలా పలుకుతారో చెప్పారు.

ఆ పిల్లల వైపు తిరిగి "ఈ శ్లోకాన్ని నేను కొద్దిగా వేరే ఉచ్చారణలో హీబ్రూ భాషలో వీటిని ఎలా పలుకుతారో అలా చెప్పాను. అది తప్పు అనుకోకండి. వేదాలలో ఇది ఇలా కూడా ఉచ్చరించవచ్చు అన్న అదేశము ఉన్నది" అని అన్నారు.

పరమాచార్య స్వామివారు మెల్లిగా మొదలుపెట్టారు. అద్భుతం ఆ ఇజ్రాయిలీ కూడా స్వామివారితో చెప్పడం ప్రారంభించాడు.

మేమందరమూ నిర్ఘాంతపోయాము. "నేను అప్పుడే చెప్పాను. బుగ్వేదములో ఉన్న శ్లోకమే హీబ్రూ లో కూడా ఉన్నదని. కాని అక్షరాలు కొద్దిగా మార్పుతో ఉంటాయి. (దక్షిణాన 'య' పశ్చిమ బెంగాల్ లో 'జ', తమిళంలో 'య' కన్నడంలో 'హ' అలా . . .) కాబట్టి ప్రపంచంలో అతి ప్రాచీనమైన భాష వైదిక భాష'"

మహాస్వామి వారు ఆ నలుగురిని బుగ్వేద అక్షరములు వారి వారి భాషలలో ఎలా ఉచ్చరింపబడతాయో ఒక పట్టిక వెయ్యమన్నారు. పదిహేను నిముషాలలో అంతా రాసారు. దాన్ని చూసి ఇజ్రాయిలీ ఆశ్చర్యముతో ఇది అసలు ఊహింపశక్యము కానిది అని అన్నారు.

స్వామి వారు అతనితో "ఏమిటి అన్ని భాషలూ వేద భాషనుండే పుట్టాయని ఇప్పుడు ఒప్పుకుంటావా?" అని అడిగారు. కాని అతని మొహంలో అతను ఒప్పుకున్నట్లు కనబడడంలేదు. "హీబ్రూ నుండే వేదాలు పుట్టి ఉండొచ్చు. అని అతని సందేహము కదా?" అని అడిగారు. అందుకు అతను అవును "హీబ్రూ నుండి వేదాలు పుట్టి ఉండొచ్చు కదా?" అన్నాడు.

స్వామి వారు నవ్వుతూ, "మీవద్ద తాళం మాత్రమే ఉంది. మా వద్ద తాళంచెవి కూడా ఉంది. వేదాలలో ఏ మహర్షి భారతదేశం నుండి వెళ్ళి ఇజ్రాయల్‌లో వేదాన్ని వ్యాప్తి చేసారో అనే విషయం కూడా ఉంది" అని చెప్పారు.

అతను చివరికి ఒప్పుకున్నారు.

ఈ.వీ.యం. స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎస్పీ కార్యాలయం పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ (గొడౌన్)ను గురువారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలో భాగంగా ఆయన ఆ ప్రాంతాన్ని, సీల్‌ను, సి.సి.టీవీల పుటేజీలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ, అడిషనల్ ఎస్.పి. బి.విజయభాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. ఎ.రవిబాబు పాల్గొన్నారు.

ఎస్పీ మురళీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన నర్సీపట్నం డిఎస్పీ మోహన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సాధారణ బదిలీలలో భాగంగా జి.ఆర్.ఆర్. మోహన్ ఏలూరు ఏసీబీ డిఎస్పీగా పనిచేస్తూ, బదిలీపై అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణను కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి సచివాలయాలు పట్టుకొమ్మలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండల పరిధిలోని రేగుపాలెం గ్రామంలో రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అట్టడుగున ఉన్న పేద వర్గాలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తెచ్చారన్నారు. సచివాలయాల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సచివాలయ ఉద్యోగులు ఎంతో పాటు పడుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ, ఎంపీపీ బోడెపు గోవింద, వైస్ ఎంపిపి రాజాన శేము, గ్రామ సర్పంచ్ రాజాన మహాలక్ష్మి శ్రీను, వైసిపి రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి శ్రీనాథ్, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

విలాస్ ఖాన్ పాలెంలో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభ మండలం విలాస్ ఖాన్ పాలెం గ్రామపంచాయతీలో బూత్ కన్వినర్ కొల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టే సూపర్ సిక్స్ పథకాలను వివరించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల నాయుడు గణేష్, శ్రీను భీమిలి నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు అధ్యక్షులు సుమంత్ నాయుడు, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345, 8247526179

ప్రాణదాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంతోమంది పేదలకు ప్రాణదాత చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఉన్న నమ్మకంతో బాధిత కుటుంబాలకి అండగా నిలవగలుగుతున్నామని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ప్రజా దర్బార్లో వచ్చిన సమస్యలపై తక్షణమే స్పందిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఆరు ఏళ్ల చిన్నారిని ఆరోగ్యపరంగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే వాసుపల్లి ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళ్తే 39వ వార్డు తొంనన్ స్ట్రీట్ ముస్లిం కులానికి చెందిన జోయా మహమ్మద్ (6) చిన్నారి తల్లిదండ్రులు వచ్చిన జబ్బు ఏంటో తెలియక ఉన్నదంతా అమ్ముకొని ఆసుపత్రికి కట్టారు. చివరికి చేసేందేమీ లేక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ను ఆశ్రయించగా ఆయన గురువారం ఇంటికి పిచ్చి రూ.20,000 ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ చిన్నారి పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఎంతోమంది పేదలకు ప్రాణదాత చేసిన జగనన్న పై ఉన్న నమ్మకంతో వారికి భరోసా కల్పించామన్నారు. తప్పకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఆ చిన్నారి పడుతున్న ఇబ్బంది పట్ల వారి దృష్టికి తీసుకువెళ్తామని వెల్లడించారు. తల్లిదండ్రులు ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ ఆస్తులు అమ్ముకొని మరి మందులకు ఖర్చుపెట్టిన అంతుచిక్కని వ్యాధితో ఆ చిన్నారి అలా అరుస్తూనే ఉంటుంది. సైగా బ్రెయిన్ ఎదుగుదల లేక, కళ్ళు కనిపించక ఆ చిన్నారి పాడే బాధ తల్లిదండ్రులు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతం అన్నారు. తప్పకుండా ఆ కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వాసుపల్లి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ పరీష్, SKML వైర్మన్ కొల్లి సింహాచలం, స్టేట్ డ్రైక్టర్ సబీరా బేగం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజీబుఖాన్, 39 వ వార్డు వైసీపీ ముస్లిం నాయకులు ఖాజావల్లి, రఫీ, షఫీర్, అసీఫ్, నలీం, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (థియరీ) కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మార్చి ఒకటి నుండి 20 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీ డియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (థియరీ) (1వ,2వ సం.,) 2024 వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ తెలిపారు.

అనకాపల్లి జిల్లాలో మొత్తం 38 సెంటర్‌లలో 28,621 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. విద్యార్థులు 8 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 8.30 గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్ లకు అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం 9 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను వ్రాత పరీక్షకు అనుమతించరు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగు తుందన్నారు. వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో నూచించే నియమ నిబంధనలు పాటించాలి. సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు.

పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు, వైపై మూసి వేయపలెను.144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధం.

అభ్యర్థులకు ముఖ్య గమనిక.

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్ ఉన్న విద్యార్థుల నే అనుమతించబడును.

మంచినీటి నదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కాని, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కాని పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించబడవు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలియ జేయుచున్నాము అన్నారు. విద్యార్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్‌కి మరియు చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 అను చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును.

నేటి నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లోని అంబేద్కర్ గురుకులం ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ శ్రీ శైలజ కుమారి తెలిపారు. పిల్లలు ఉదయం 8:30 కి పరీక్ష సెంటర్లకు రావాలని, 9 గంటల నుండి 12 వరకు పరీక్షలు సజావుగా జరుగు తాయని, ఏటువంటి మాస్ కాపీయింగ్‌కు ఆవ్వలేకుండా పగర్బంధీగా సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పరీక్ష వైలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ నువ్వల రత్న కుమారి, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, చరిత్ర అధ్యాపకులు అప్పారావు, తదితరులున్నారు.



మసాలాలతో క్యాన్సర్ నిరోధించే ఔషధాలు

పూల పెట్టె ఓ ఔషధాల గని. భారతీయులు ఆహార ప్రియులు. రుచులు, అభిరుచులు మిగతా ప్రపంచ వాసుల కంటే భిన్నం. భారతీయులు సాధారణంగా ఆహారం రుచిని పెంచడానికి మసాలా దినుసులను ఉపయోగిస్తారు. ఈ మసాలాలు ఆహారాన్ని మరింత రుచికరంగా చేస్తాయి. అంతే కాదు కొన్ని రకాల మసాలా దినుసులు ముఖ చర్మ సౌందర్యాన్ని పెంచుకోవడానికి కూడా ఉపయోగపడతాయి. అందుకనే కొన్ని వ్యాధుల నివారణకు వంటింటి చిట్కాలను ఆశ్రయిస్తారు. అయితే ఇప్పుడు ఈ మసాలాలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కూడా నయం చేస్తాయని తెలుస్తోంది. ఈ విషయాన్ని బబటి మద్రాస్ పరిశోధకులు వెల్లడించారు. పీటిపై ఇప్పటికే తమకు పేటెంట్ దక్కిందని, 2028 నుంచి ఈ ఔషధాలు అందుబాటులోకి రావచ్చని వెల్లడించారు. భారతీయ మసాలాలతో తయారు చేసిన నానో ఔషధాలకు క్యాన్సర్‌ను అడ్డుకునే సామర్థ్యం ఉందని చెప్పారు.

వేసవిలో పానకం ఎందుకు తాగాలి? ఫలితాలు ఏమిటి?

బెల్లం నీరు లేదా పానకం. బెల్లం నీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్ల యొక్క మంచి మూలం. శరీరం శక్తి స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం నీరు లేదా పానకంలో కరిగే ఇతర ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. పానకం తీసుకోవడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవెల్ పెరుగుతుంది. పానకం తాగుతుంటే శరీరానికి మరింత చురుకుదనం, తాజాదనాన్ని కలిగి ఉంటారు. పానకం తాగటం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి పానకం తీసుకోవచ్చు. బెల్లం నీటిని తీసుకోవడం కూడా జీర్ణవ్యవస్థకు చాలా మంచిదని భావిస్తారు. పానకం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగించడంలో పానకం సహాయపడుతుంది.

గ్రీన్ టీని రోజుకు ఎన్నిసార్లు తాగాలి?
అతిగా తాగితే అనారోగ్య సమస్యలు ఎదుర్కోక తప్పదు

ఈ రోజుల్లో గ్రీన్ టీ మన వంటగదిలో ముఖ్యమైన వస్తువుగా మారింది. ముఖ్యంగా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు గ్రీన్ టీని ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. ఇది మనల్ని రిఫ్రెష్ చేయడమే కాకుండా మన శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్రీన్ టీలో ఉండే గుణాలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గడంలో కూడా సహాయపడతాయి. అయితే, మనం రోజుకు ఎంత గ్రీన్ టీ తాగాలో తెలుసా?

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోజులో 2 లేదా 3 కప్పుల గ్రీన్ టీ తాగడం ఆరోగ్యానికి మంచిది. గ్రీన్ టీని అంత పరిమాణంలో తాగడం వల్ల దాని ప్రయోజనాలను పొందుతాము. ఎటువంటి హాని ఉండదు. గ్రీన్ టీలో మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే అనేక మంచి అంశాలు ఉన్నాయి. గ్రీన్ టీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది మన హృదయాన్ని బలపరుస్తుంది. మన బరువును నియంత్రిస్తుంది. మనకు తాజా అనుభూతిని కలిగిస్తుంది. అందుకే రోజూ తగిన మోతాదులో గ్రీన్ టీ తాగితే ఆరోగ్యం బాగుంటుంది.

పరిమిత పరిమాణంలో గ్రీన్ టీ తాగడం మన ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ మనం ఎక్కువ మోతాదులో తాగితే అది కొంత హాని కూడా కలిగిస్తుంది. గ్రీన్ టీలో కూడా కెఫిన్ ఉంటుంది. మనం ఎక్కువగా గ్రీన్ టీ తాగితే, మన శరీరంలో కెఫిన్ పరిమాణం పెరుగుతుంది. దీని కారణంగా, నిద్రలేమి, చిరాకు, తలనొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

అంతేకాదు గ్రీన్ టీలో ఐరన్ శోషణను తగ్గించే టానిన్లు కూడా ఉన్నాయి. అంటే మనం ఆహారంతో పాటు గ్రీన్ టీని ఎక్కువగా తాగితే, లేదంటే ఆహారం తీసుకున్న వెంటనే గ్రీన్ టీ తాగటం వల్ల మన శరీరం ఆహారం నుండి ఇనుమును సరిగ్గా పొందలేకపోతుంది. ఇది రక్తహీనతకు కారణం కావచ్చు.

గ్రీన్ టీ ఎక్కువగా తాగడం వల్ల కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. ఎందుకంటే గ్రీన్ టీ ఎసిడిటీని పెంచుతుంది. ఇది కడుపులో చికాకు కలిగిస్తుంది.

కలబంద జ్యూస్ ప్రతిరోజూ తీసుకోవడం వల్ల శరీరంలో ఏమవుతుందో తెలుసా!

కలబంద, అలోవెరాలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. కలబంద రసం తాగడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయమవుతాయి. చాలా మంది దీన్ని రోజూ తీసుకుంటారు. రుచిలో చేదుగా ఉండటం వల్ల ఎక్కువ మంది దీన్ని ఇష్టపడరు. కానీ, ఎక్కువ మంది ఈ కలబందను చర్మానికి, జుట్టు సమస్యలకు మాత్రమే ఉపయోగిస్తుంటారు. నిజానికి కలబంద రసం తాగడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు నయమవుతాయని మీకు తెలుసా? అందుకే కలబందను వివిధ ఆయుర్వేద వంటకాలు, టానిక్‌లలో కూడా ఉపయోగిస్తారు. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు కలబంద రసాన్ని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలబంద మీ గట్ ఆరోగ్యానికి చాలా మంచిదని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఒక గ్లాస్ కలబంద రసం మీ ముఖాన్ని మెరిసేలా చేస్తుంది. ఇది అనేక ప్రధాన వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలోవెరా జ్యూస్‌ని రోజూ తాగడం వల్ల అనేక ప్రయోజనాలను పొందుతారు. వాతావరణం మారుతున్నా కొద్దీ చర్మంలోని మెరుపు మసకబారుతుంది. ఈ జ్యూస్‌ని రోజూ తాగితే అందమైన చర్మం మీ సొంతమవుతుంది. కలబంద చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా చేస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది. మచ్చలను పోగొడుతుంది. అనేక చర్మ సమస్యలను నయం చేస్తుంది. ఇక జుట్టుకు కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని జుట్టుకు ఆప్లై చేయడం వల్ల చుండ్రు తొలగిపోతుంది. వెంట్రుకలు అందంగా తయారవుతాయి. కుదుళ్లు బలంగా మారుతాయి. జుట్టు సిల్కీగా మారుతుంది. అందుకే ఈ కలబందను స్కిన్, హెయిర్ ప్రొడక్ట్స్‌లో విరివిగా వాడుతుంటారు.

శరీరంలో రక్తహీనతతో బాధపడుతున్న వారు ప్రతిరోజూ కలబంద తినాలి. ఇది శరీరంలో ఎర్ర కణాలను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. బలహీనమైన శరీరం ఉన్నవారు రోజూ కలబందను తీసుకోవచ్చు. ఇది మీ శరీరాన్ని బలోపేతం చేయడంలో కూడా సహాయ పడుతుంది. అలోవెరా జ్యూస్ శరీరంలో ఉండే విష వ్యర్థ పదార్థాలను బయటకు పంపుతుంది. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఈ కలబంద జ్యూస్ బరువు తగ్గడానికి కూడా సహాయ పడుతుంది. కలబంద శరీరంలో మంటను తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇది చాలా మేలు చేస్తుంది. అలోవెరా శరీరాన్ని డిటాక్సిఫై చేయడానికి సహాయపడుతుంది. కలబంద రసంలో శరీరానికి చాలా ముఖ్యమైన యాంటీ డిటాక్సిఫైయింగ్ ఏజెంట్లు ఉన్నాయి. మలబద్ధకం, అజీర్తితో బాధపడేవారు కూడా కలబంద రసాన్ని తీసుకోవాలి. కలబందను ప్రీబయోటిక్‌గా ఉపయోగించవచ్చు. ఎందుకంటే గట్‌లో మంచి బ్యాక్టీరియాను ఉంచడానికి కలబంద తోడ్పడుతుంది. దీనిలో ఎనిమానైన్, గ్లూకోమానెన్, ఆక్సిమనోన్, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి 6, విటమిన్ సిలు ఉంటాయి. ఇవి గట్‌ను రక్షించడంలో సహాయపడతాయి.

బంగాళదుంపలు తినడం నిజంగా ఆరోగ్యకరమా?

ప్రపంచంలో అత్యధికంగా వినియోగించబడే కూరగాయలలో బంగాళదుంప ఒకటి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు రకరకాలుగా ఉండే బంగాళ దుంపలను ఇష్టపడని వారు ఉండరు. బంగాళాదుంప రుచికరమైన కూరగాయ మాత్రమే కాదు, ఆరోగ్యకరమైనది కూడా.

బంగాళదుంపలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. కానీ ఏదైనా కానీ పరిమితిని మించినప్పుడు ఆరోగ్యానికి ప్రమాదకరం. అలా అయితే, బంగాళాదుంపలను ఎక్కువగా జోడించడం వల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు ఏర్పడవచ్చు. ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇక్కడ తెలుసుకోండి.

ఊబకాయం వస్తుంది: ఆరోగ్యంగా జీవించాలంటే, ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండాలి. బహుశా మీరు తక్కువ బరువుతో ఉన్నట్లయితే మీరు మీ ఆహారంలో బంగాళదుంపలను ఉదారంగా చేర్చుకోవచ్చు. ఎందుకంటే ఇందులో చాలా కార్బోహైడ్రేట్లు ఉంటాయి. అధిక బరువు ఉన్నవారు బంగాళదుంపను ఎక్కువగా తింటే, అది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఇది మీ కేలరీలను తక్షణమే పెంచుతుంది మరియు మీరు వేగంగా బరువు పెరిగేలా చేస్తుంది. సకాలంలో తగ్గకపోతే గుండె సంబంధిత సమస్యలు, డిప్రెషన్ తదితర సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

జీర్ణ సమస్యలు పెరుగుతాయి: క్రమం తప్పకుండా ఆహారంలో కొన్ని బంగాళదుంపలను చేర్చుకోవడం మంచిది. దానికి కారణం ఇందులో ఉండే ఫైబర్. ఇందులోని పీచు పదార్థాలు ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించి శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతాయి. కానీ చాలా ఫైబర్ జీర్ణవ్యవస్థకు మంచిది కాదు. దీనివల్ల కడుపునొప్పి, వికారాలు, మలబద్ధకం, అపానవాయువు మొదలైనవి వస్తాయి.

హైపోటెన్షన్: బంగాళదుంపలలోని పొటాషియం మీ రక్తపోటును తగ్గించడానికి ఉపయోగించ బడుతుంది. కానీ రక్తంలో పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును కనిష్ట స్థాయికి తగ్గిస్తుంది మరియు హైపోటెన్షన్ వచ్చే అవకాశం పెరుగుతుంది. హైపోటెన్షన్ అనేది శరీరంలో రక్తపోటు చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల అలసట, తలతిరగడం, దృష్టిలోపం, డిప్రెషన్ మొదలైనవన్నీ వస్తాయి.

చాలా అక్రిడైజర్లు ప్రమాదకరమైనవి: బంగాళదుంపలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు సాధారణంగా శరీరానికి మేలు చేస్తాయి. కానీ శరీరంలోని చాలా ఆక్సిడెంట్లు మీకు క్యాన్సర్‌కు కారణమవుతాయి. ముఖ్యంగా లివర్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు తగినది కాదు: మధుమేహం ఉన్నవారు మరియు గౌట్‌లో బాధ పడేవారు బంగాళదుంపలు తినకూడదు. బంగాళ దుంపలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ మరియు చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి మీరు తిందిపోతు వ్యాధి గ్రస్తులైతే బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తినండి.

కొన్ని మందులు: బంగాళదుంపలో అనేక పోషకాలు ఉంటాయి. ఇది మనకు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కానీ కొన్ని మందులు వాడే వారు బంగాళదుంపలు తినకుండా ఉండాలి. రక్తపోటు మందులు తీసుకునే వ్యక్తులు బంగాళదుంపలను ఎక్కువగా తినేటప్పుడు వారి రక్తపోటును గణనీయంగా తగ్గించవచ్చు. అలాగే మధుమేహానికి మందులు వాడే వారు కూడా బంగాళదుంపలకు దూరంగా ఉండాలి.

గర్భధారణ సమయంలో: గర్భధారణ సమయంలో మహిళలు తీసుకునే ఆహారాలు మరియు ద్రవాల విషయంలో జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఫ్రెన్సీని సమయంలో తీసుకునే ఆహారాలు వారికే కాదు పుట్టబోయే బిడ్డపై కూడా ప్రభావం చూపుతాయి. అల్ఫా-సాకోనిన్ మరియు అల్ఫా-సోలనిన్ వంటి బంగాళదుంపలలోని టాక్సిన్స్ బిడ్డ మరియు తల్లి రెండింటినీ ప్రభావితం చేస్తాయి.

కొవ్వులు: బంగాళదుంపలో కొవ్వు పదార్థాలు ఉండవు. బంగాళాదుంపలలోని కొవ్వు మొత్తం అవి వండిన నూనె నుండి వస్తుంది. ఇవి గుండె ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయి.

విటమిన్ లోపం వల్ల జుట్టు ఎక్కువగా రాలుతుంది



జుట్టు ఆరోగ్యానికి జింక్ అధికంగా ఉండే ఆహారాలు: చాలా మందికి పొడవాటి జుట్టు అంటే చాలా ఇష్టం. మనం బాగా తిని, పోషకాహారం సమృద్ధిగా తీసుకున్నప్పుడే జుట్టు బాగా పెరుగుతుంది. ఈ విధంగా, జుట్టు పొడవు పెరగడమే కాకుండా, మందంగా, మృదువుగా మరియు బలంగా ఉంటుంది. మీరు మీ జుట్టు పొడవును పెంచుకోవాలనుకుంటే, మీ ఆహారాన్ని మార్చుకోండి మరియు బత్తిడిని దూరంగా ఉంచండి.

శరీరంలో జింక్ లోపం ఉంటే, అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలు మొదలవుతాయి మరియు వీటిలో ఒకటి జుట్టు బలహీనపడటం మరియు రాలడం. అవును, శరీరంలో జింక్ లేకపోవడం వల్ల, జుట్టు పెరుగుదల ఆగిపోతుంది మరియు అవి సన్నబడతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు జింక్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే, అది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది.

జుట్టు పెరుగుదలకు ఈ జింక్ రిచ్ ఫుడ్స్ తినండి షెల్ఫిష్: షెల్ఫిష్ జింక్ యొక్క తక్కువ కేలరీల మూలాలు. అన్ని రకాల షెల్ఫిష్ జింక్ యొక్క అద్భుతమైన మూలాలు, కానీ గుల్లలు జింక్ యొక్క అధిక సాంద్రతను కలిగి ఉంటాయి. 6 మధ్యస్థ గుల్లలు 33 మిల్లీగ్రాముల జింక్‌ను కలిగి ఉంటాయి, ఇది మంచి మొత్తం. 100 గ్రాముల అలస్కాన్ కింగ్ క్రాబ్‌లో 7.62 mg జింక్ ఉంటుంది. రొయ్యలు మరియు మస్సెల్స్ వంటి ఇతర చిన్న షెల్ఫిష్‌లు పురుషులకు DVలో 15% మరియు మహిళలకు DVలో 20% పరిధిలో జింక్‌ను కలిగి ఉంటాయి.

గుడ్డు: జింక్ మరియు అమైనో ఆమ్లాలు గుడ్డలో పుష్కలంగా లభిస్తాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఈ విధంగా, మీరు రోజూ గుడ్డు తింటే, జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

పాల ఉత్పత్తులు: పాల ఉత్పత్తులలో లభించే అనేక ఖనిజాలలో జింక్ ఒకటి. పాలు మరియు చీజ్ దాని రెండు ముఖ్యమైన వనరులు. అవి అధిక స్థాయిలో జీవ లభ్యతమయ్యే జింక్‌ను కలిగి ఉంటాయి, అంటే వాటిలో ఎక్కువ భాగం శరీరం శోషించబడుతుంది. జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

ఉదాహరణకు, పురుషులకు 9.5% DV మరియు మహిళలకు 13.1% DV రెండూ 28 గ్రాముల బలమైన చెద్దార్ చీజ్‌లో ఉంటాయి. మొత్తం పాలలో పురుషులకు 9.1% DV మరియు మహిళలకు 12.5% DV లేదా కేవలం ఒక కప్పులో 244 ml ఉంటుంది. ప్రోటీన్, కాల్షియం మరియు విటమిన్ డి వంటి ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైన అంశాలు పాల ఉత్పత్తులలో కనిపిస్తాయి.

నువ్వు గింజలు: విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా జింక్ మరియు ప్రోటీన్లను కలిగి ఉండే నువ్వులలో పుష్కలంగా లభిస్తాయి. ఈ రెండూ ఖచ్చితంగా జుట్టు పెరుగుదలను పెంచుతాయి.

గింజలు: బాదం, జీడిపప్పు మరియు పైన్ నట్స్ వంటి గింజలను తినడం ద్వారా మీరు జింక్ మొత్తాన్ని పెంచుకోవచ్చు. మరొక మంచి మూలం వేరుశెనగ, ఇది సాంకేతికంగా ఒక చిక్కుళ్ళు. ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు కాకుండా, ఇవి ఇతర అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను కూడా అందిస్తాయి. మీరు జింక్‌లో అధికంగా ఉండే గింజల కోసం చూస్తున్నట్లయితే, జీడిపప్పు గొప్ప ఎంపిక. ఇది పురుషులకు DVలో 14.9% మరియు మహిళలకు 20.5% DV, రెండూ 28 నుండి 35 గ్రాముల వరకు ఉంటాయి.

తృణధాన్యాలు: గోధుమలు, క్వినోవా, బియ్యం మరియు వోట్స్ మొదలైన కొన్ని ధాన్యాలు జింక్ అధికంగా ఉండే ఆహారాలు. బీన్స్ వంటి ధాన్యం ఉత్పత్తులు జింక్‌ను బంధించి, దాని శోషణను నిరోధించే ఫైటేట్‌లను కలిగి ఉంటాయి. తక్కువ జింక్‌ను సరఫరా చేసే పద్ధతి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు ఫైటేట్‌లో ఎక్కువగా ఉంటాయి. అయినప్పటికీ ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మీ ఆహారంలో తృణధాన్యాలు చేర్చడం వల్ల ఫైబర్, విటమిన్ బి, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్ మరియు సెలీనియం వంటి ఇతర ముఖ్యమైన పోషకాల ప్రయోజనాలు కూడా లభిస్తాయి.

వివిధ రకాల పప్పులు: మీరు ప్రతిరోజూ మీ ఆహారంలో వివిధ రకాల పప్పులను చేర్చుకుంటే, అది మీ జుట్టును ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. అవలైన, కాయధాన్యాలు సమృద్ధిగా జింక్ కలిగి ఉంటాయి, మీరు దానిని మీ ఆహారంలో అనేక విధాలుగా చేర్చవచ్చు.

గుమ్మడికాయ విత్తనం: గుమ్మడి గింజల్లో జుట్టు ఆరోగ్యంగా ఉంచడంలో చాలా ఉపయోగకరమైన అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు, ఇనుము మరియు విటమిన్ ఇ కాకుండా, జింక్ ఇందులో సమృద్ధిగా ఉంటుంది, ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు వాటిని పొడవుగా చేయడంలో సహాయపడుతుంది.

డార్క్ చాక్లెట్: డార్క్ చాక్లెట్‌లో సహేతుకమైన జింక్ కంటెంట్ ఉంటుంది. 100-గ్రామ్ బార్ 70 నుండి 75% డార్క్ చాక్లెట్‌లో 3.31 mg జింక్ ఉంటుంది మరియు పురుషులకు 30.1% DV మరియు మహిళలకు 41.4% DV అందిస్తుంది. కానీ 100 గ్రాముల డార్క్ చాక్లెట్‌లో చాలా చక్కెర మరియు కేలరీలు ఉన్నాయి, అంటే 24 గ్రాముల చక్కెర మరియు 598 కేలరీలు ఆరోగ్యానికి మంచిది కాదు.మీరు బరువు తగ్గాలని ఆలోచిస్తున్నట్లయితే, చక్కెర మరియు కేలరీల తీసుకోవడం తగ్గించండి.

కూరగాయలు: పండ్లు మరియు కూరగాయలు సాధారణంగా ఉత్తమ జింక్-రిచ్ ఫుడ్‌లలో ఉండవు. మీరు మాంసం తినకపోతే, కొన్ని కూరగాయలు కూడా మీ రోజువారీ అవసరాలను తీర్చడంలో మీకు సహాయపడతాయి, ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో ప్రోటీన్ ఉంటుంది. ఉదాహరణకు, ఒక పెద్ద సాధారణ బంగాళదుంపలో పురుషులకు 1.08 mg లేదా 9.8% DV మరియు స్త్రీలకు 13.5% ఉంటుంది. కాలే మరియు గ్రీన్ బీన్స్ వంటి ఇతర జింక్-రిచ్ కూరగాయలు ఒక్కొక్కటి 100 గ్రాములలో పురుషులకు 2.5% మరియు మహిళలకు 3.5% DVని కలిగి ఉంటాయి.

ముగింపు: బలమైన ఆరోగ్యాన్ని అందమైన జుట్టును కాపాడుకోవడానికి తగినంత మొత్తంలో జింక్ తీసుకోవడం చాలా ముఖ్యం. మాంసం, చేపలు, చిక్కుళ్ళు, గింజలు, గింజలు మరియు పాల ఉత్పత్తులతో సహా వైవిధ్యమైన ఆహారాన్ని తినడం వల్ల మీరు తగినంత మొత్తంలో జింక్ పొందుతున్నారని తెలుసుకోండి. మీరు ఈ ఆహారాలను మీ ఆహారంలో సులభంగా మరియు ఆనందంగా చేర్చుకోవచ్చు.

"జాతీయ సైన్స్ దినోత్సవం".

విజ్ఞానం తోనే వికాసం.
మనిషి మనో వికాసంతో అవకాశాలను అన్వేషించాలి, ఎదురు చూడాలి.
అప్పుడే విశ్వం వికసిస్తుంది, వికసిస్తుంది, మానవ జాతి పరిఢవిల్లుతుంది.
అందుకే మన నమో పదే పదే వికసిత భారత్ అంటూ ఉంటూ దేశ ప్రజలను చైతన్య పరస్తూ ఉంటారు.
అభివృద్ధికి నాణ్యతా ప్రమాణాలు ప్రామాణికం.
పాలన పరిపక్వత కలిగి ఉండాలి, ఇటు రాష్ట్రమైన, అటు దేశమైనా!
పాలకులు తీసుకునే పాలనా నిర్ణయాలు ఆలోచనాత్మకంగా ఉండాలి.
అనాలోచిత నిర్ణయాలకు తావివ్వరాదు.
పాలన పార్టీల ఉనికిని కాపాడుకోనం కాదు, దేశ అభివృద్ధి కోసం. బటన్ నొక్కుడు, పీకల తొక్కుడు, పాలన అనిపించు కోదు.
నూతిలో కప్ప అదే తన ప్రపంచం అనుకుంటుంది.
అలా ఉంది నేటి మన కొన్ని రాష్ట్రాల పాలకుల పాలన.
రాష్ట్ర ఆర్థిక పురోగతి ఆదాగతి. పర్యావరణాన్ని విధ్వసం చేస్తున్నారు.
శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత లేదు.
సృజనాత్మకత అసలే లేదు. పరిపక్వత కాన రాదు.
ప్రభుత్వ అధికారులకు స్వేచ్ఛాయుత పాలనా అధికారం అందచేయాలి,
నిర్ణయాధికారాలు కలుగ చేయాలి.
వారి సూచనలు స్వీకరించాలి. అప్పుడే రాష్ట్రం, దేశం పురోగమిస్తుంది, సుభిక్షం గా ఉంటుంది.
విద్యా, సంకేతిక రంగాలపై దృష్టి సారించాలి. అప్పుడే విజ్ఞానం వికసిస్తుంది.
దేశ యువత ఉన్నత విద్య, ఉపాధి కోసం విదేశీ పరుగులకు పగ్గాలు వేయాలి, కారణాలు కనుగొని పాలకులు కార్యాచరణ రూపొందించాలి, తగిన అవకాశాలు ఇక్కడే కలుగ చేయాలి.
అప్పుడే విజ్ఞానం వికసిస్తుంది, దేశం పురోగమిస్తుంది, సర్ సి. వి. రామన్ ఆశయం, కన్న కలలు సాకారమవుతాయి.

డా॥ నండూరి రామకృష్ణ

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆధునిక సైన్స్ యొక్క ఆవశ్యకతను తెలియజేసిన శ్రీ కృష్ణ స్కూల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శివాజి పాలెం 22వ వార్డులో ఉన్న శ్రీకృష్ణ విద్యా నిలయం స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నేటి ఆధునిక సమాజంలో సైన్స్ యొక్క అవశ్యకతను తెలియజేస్తూ చంద్రయాన్ - 3, అయోధ్య రామాలయం, సోలార్ సిస్టం, ఏటీఎం మిషన్స్, జంతు ప్రదర్శనశాల, వర్షపు నీటితో వ్యవసాయానికి నీరు అందించడం వంటి వివిధ అంశాలతో కూడిన ఎన్నో ప్రాజెక్టులను ప్రదర్శించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ అడిషనల్ కమిషనర్ వి.సన్యాసి రావుని ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులను విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ వెంకట రెడ్డి అభినందించారు.

జన సైనికుడు రూపంలో ఉన్న చిరు వ్యాపారుల భక్షకుడు

పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మద్దిలపాలెం 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ప్రజలకు అందదండగా ఉంటూని ప్రజలందరూ స్వయంగా ఓట్లు వేసి మరీ గెలిపించిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ 22వ వార్డు ప్రజలందరినీ ఇబ్బంది పెడుతూ, 22వ వార్డు రోడ్లపైన చిరు వ్యాపారులను తమ యొక్క వ్యాపారాలు చేసుకోకుండా అన్నాయంగా వారి యొక్క దుకాణాలు తొలగించడం జరుగుతోంది. ఈ యొక్క తొలగింపు చర్యలో కార్పొరేటర్‌తో సహా జిఎంసి సిబ్బంది సచివాలయం సిబ్బంది దగ్గరుండి చిరు వ్యాపారాలు, దుకాణాలను తొలగించడం జరుగుతోంది. ఈ విషయమై పత్రికా విలేకరులు జీవీఎంసీ ఉన్నత అధికారులను వివరణ అడగ్గా వారి నుండి ఎటువంటి తొలగింపులకు సంబంధించిన ఆర్డర్స్ ఏమీ లేవని పత్రికా విలేకరులకు తెలియజేశారు. కానీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాత్రం తనదైన శైలిలో మూర్ఖత్వంగా చిరు వ్యాపారాలపై విరుచుకు పడి వారి యొక్క బతుకుబండలను, కుటుంబాలను రోడ్డుపాలు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారు. దీనిపైన తక్షణమే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి జీవీఎంసీ మేయర్, జీవీఎంసీ కమిషనర్, ఉన్నత అధికారులు అందరూ చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, చిరు వ్యాపారుల కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

మహాసేన రాజేష్‌కు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన టికెట్‌ను వెంటనే రద్దు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ సామాజిక వర్గం పట్ల, ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్నా, తూర్పుగోదావరి జిల్లా, పి.గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీకి నిలబెట్టబోతున్న మహాసేన రాజేష్‌కు ఇచ్చిన టికెట్టును వెంటనే రద్దు చేయాలని క్రమ శిక్ష అవార్డు గ్రహీత, వైయస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు వి.వి.వామనరావు డిమాండ్ చేశారు. నగరంలో ఒక హోటల్‌లో జరిగిన పత్రికా ప్రతినిధులు సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సభలో అగ్రవర్ణ అమ్మాయిలను, ప్రత్యేకించి బ్రాహ్మణ అమ్మాయిలను ప్రేమించి వివాహం చేసుకుంటే లక్షల్లో బహుమతి ఇస్తానని, అలాగే వారు విదేశాల్లో సుఖంగా బతకడానికి నివాసం కల్పిస్తానని బహిరంగంగా బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమాన పరిచేటట్లు మాట్లాడిన మహాసేన రాజేష్‌కు వచ్చే ఎన్నికల్లో టీడీపీ టికెట్‌ను కేటాయించడం సిగ్గుచేటని, ఇటువంటి చర్యల ద్వారా మరోసారి తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణుల పట్ల చులకన భావాన్ని బహిర్గతం చేసినట్లు అయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఒక్క బ్రాహ్మణుడికి కూడా టిక్కెట్‌ను ఇవ్వకపోవడం సరికదా, బ్రాహ్మణుల అమ్మాయిలను చాలా విచక్షణ రహితంగా అవమానించిన మహాసేన రాజేష్ లాంటి వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇచ్చి నిలబెట్టడం అనేది బ్రాహ్మణులను తీవ్రంగా అవమానపరిచి, కించపరిచినట్లు భావించి తెలుగుదేశానికి వ్యతిరేకంగా పొరాటాలకు సిద్ధం కావాలని యావత్ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని ఆయన కోరారు. చంద్రబాబు నాయుడుకు ముందు నుంచి బ్రాహ్మణ సామాజిక వర్గం అంటే అస్సలు లెక్క లేదని, ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడూ బ్రాహ్మణులను చేరదీసి, వాళ్ళ అభివృద్ధికి కృషి చేయలేదని, అలాంటిది బ్రాహ్మణుల అమ్మాయిలను అవమానపరిచిన వ్యక్తిని ఈ రోజు ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రోత్సహించడం ద్వారా మరోసారి బ్రాహ్మణుల పట్ల చంద్రబాబు నైజం బయటపడిందని, వెంటనే చంద్రబాబు నాయుడు తన తప్పు తెలుసుకొని మహాసేన రాజేష్‌కు కేటాయించిన టిక్కెట్టును రద్దుచేసి కృష్ణా నదిలో మూడుసార్లు మునిగి, తన తప్పుని బహిరంగంగా ఒప్పుకున్న తర్వాతే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం కోసం బ్రాహ్మణులను ఓట్లు అడగాలని, అదేగాని జరగకపోతే రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఓడించడానికి యావత్ బ్రాహ్మణ సామాజిక వర్గం వెనకడుగు వేయదని ఆయన హెచ్చరించారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ద్రోణం రాజు శ్రీవత్సవ్, ఆళ్ళ వెంకటరమణమూర్తి, నండూరి సుబ్రాహ్మణ్యం, పి.వి నారాయణ, జోస్యుల సురేష్, రాచకొండ దశరథ రామయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ భవన, ఇతరనిర్మాణ కార్మికుల కోసం పెట్టిన సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరణ చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్ డి వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏ వో గంగాధరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను కొరకు ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ కార్యలు పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తున్నారన్నారు. అయితే ఇప్పటి ముఖ్య మంత్రి వైసీపీ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ పేరుతో కార్పొరేషన్లకు ధారిన మళ్ళించుకున్న నిధులను వెంటనే బోర్డు నందు జమ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును నరైన గాడిలో పెట్టి నక్రమంగా నడిపించి కార్మికులను ఆదుకోవాలని, పెండింగ్‌లో ఉన్న క్లెమ్స్ వెంటనే పరిష్కారం చేయాలని లక్ష్మణ కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్ని, సి. హెచ్. అప్పల నాయుడు, సిరా అప్పలరాజు, అల్లం శంకర్, బండారు వెంకటేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు ఎండీ తీపి కబురు

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు సప్లై చేస్తున్న రైతులకు తీపి కబురు చెప్పింది. టన్ను ఒక్కంటికి 2500 చొప్పున రూ. 8.72 కోట్ల రూపాయలు పేమెంట్ చేయనున్నారు ఫ్యాక్టరీ సీజన్ డిసెంబర్ 29న ప్రారంభం నుండి జనవరి 15వ తేదీ వరకు పేమెంట్ చేయడం జరుగుతుందని మేనేజింగ్ డైరెక్టర్ వి. ఎస్ సన్యాసి నాయుడు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజను డిసెంబర్ 29 ప్రారంభం కాగా ఇప్పటివరకు ఒక లక్ష43వేల839 టన్నులు చెరుకు క్రషింగ్ జరిగిందని, అదే విధంగా పంచదార ఉత్పత్తి కూడా ఒక లక్ష 19వేల 792 క్వింటాలు పంచదార ఉత్పత్తి జరిగిందని, రికవరీ 10,01 శాతం వస్తుందగా నరానరి రికవరీ 9.04 శాతం ఉందని చెప్పి న్నారు. ఫ్యాక్టరీ ఎప్పటికప్పుడు చెరుకు సకాలంలో అందడం వల్ల రికవరీ ఆశాజనకంగా ఉందని తెలిపారు. అలాగే ఈ సీజన్లో క్లీనింగ్ లేకుండా నజాపుగా క్రాసింగ్ జరిగిందని. దీనివల్ల ఒక సీజన్లో నుమారు 15 రోజులు వ్యవధి వృధాగా కాకుండా ఉందని తెలియపరిచారు. అలాగే ఈ సీజన్లో రైతులకు పరిమిట్ల అందించే విషయంలో ప్రతి ఒక్క రైతు మొబైల్ నెంబర్ తీసుకుని పరిమటి రిలీజ్ అయిన తర్వాత మెసేజ్ వెళ్లే విధంగా ఏర్పాటు చేశామని రానున్న సీజన్లో కూడా చెరుకు సరఫరా చేసే రైతులకు పరిమిట్ల విషయంలో ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు అలాగే రైతులకు ఎరువులు, కొత్తరకం వంగడాలు (చెరుకుదవ్య) వడ్డీ లేకుండా అందచేస్తున్నామని తెలిపారు. ఈ సీజన్లో మరో 30000 టన్నులు క్రాసింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని, చెరుకు పంట సాగు పెంచడానికి రైతుల కృషి చేయాలని కోరారు. గతంలో కంటే ఈ ఏడాది బాగుందని దీనికి కార్మిక సోదరులు, రైతు సోదరులు సహకరించారని యాజ మాన్య ధన్యవాదాలు తెలిపింది.

దిశా దివ్యాంగ్ సురక్షాను సద్వినియోగం చేసుకోండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన దిశా దివ్యాంగ్ సురక్షాను సద్వినియోగం చేసుకోవాలని గున్ని విశాల్ డిజి విశాఖ రేంజ్ దివ్యాంగులను ఉద్దేశించి తెలియజేసినారు. తన చాంబర్‌కి విచ్చేసిన దివ్యాంగుల రైట్స్ ఫారం అందరూ వినియోగించు కోవాలని కోరారు. దీనికి గల టోల్ ఫ్రీ నెంబర్ 7337434422ను తెలియజేశారు. ఆపదలో ఉన్న దివ్యాంగులు టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసిన ఎడల పోలీసు వారు అన్ని రకాలుగా సహాయం అందించగలరని ఈ సందర్భంగా తెలిపినారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయి వ్యక్తి ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ చేస్తారని తెలిపారు. ప్రమోషన్ పై డీజిగా విశాఖ రేంజ్ ఆఫీసుకు వచ్చినందుకు డాక్టర్ ఎం. సురేష్ మీనన్ పుష్పగుచ్ఛము ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు రాజేష్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు ప్రశ్నించినందుకే ఉద్యోగి పై సస్పెన్షన్ వేటు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సచివాలయ ఉద్యోగులపై జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ ఎదిని న్యాసి నాయుడు కక్ష సాధింపు చర్యలు చేపట్టారని ప్రశ్నించినందుకే ఉద్యోగి పై సస్పెన్షన్ వేటు వేశారని మనస్థాపంచెంది సచివాలయ ఉద్యోగి ఆత్మహత్యా యత్నం చేశాడు. జీవీఎంసీ వద్ద సచివాలయ ఉద్యోగి కె.ఆది శివమూర్తి ఆత్మహత్యా యత్నం చేశాడు. 45వ వార్డులో 253 సచివాలయంలో పారిశుధ్య కార్యదర్శిగా పనిచేసేవారు.
గత ఏడాది మే నెలలో సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఆ తరువాత విధుల నుంచి తొలగించినట్లు సమాచారం అందుకున్నాడు. అయితే శివమూర్తి జీవీఎంసీ వద్ద విషపూరిత ద్రావణాన్ని తాగి పడిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. మూర్తిని కేజీహెచ్‌కు తరలించారు. అసలు విషయాలు తెలియాల్సి ఉంది.

బాల వికాస ఫౌండేషన్ 'లైంగిక వేధింపులు ఆపండి' పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బాల వికాస ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) ఆధ్వర్యంలో బాలికలపై లైంగిక వేధింపులు ఆపండి అనే నినాదంతో రూపొందించిన గోడ పత్రికను రాంనగర్ ప్రాంగణంలో గల మానవ హక్కుల కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం మంత్రి శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రశాక రావు మాట్లాడుతూ, 2009 నుంచి ప్రతి ఏడాది మార్చి 4న అంతర్జాతీయ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పొరాడే రోజుగా పాటిస్తున్నారు. మహిళలు, బాలికలు అత్యధికంగా ఎదుర్కొంటున్న వేధింపుల గురించి అందరి దృష్టిని ఆకట్టు కోవడం కోసం మార్చ్ నాలుగు పాటిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రధాన ప్రపంచ దృష్టికి తీసుకు వచ్చి ప్రజలలో అవగాహన కలిగించే నేపథ్యంలో ఈ గోడ పత్రికను గురువారం ఆవిష్కరించినట్లు తెలిపారు. మార్చి 4న నగరంలో వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పించ నమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నమావేశంలో డాక్టర్ బాత్రి, నారిమణి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విమ్స్ లో నేడు స్కూరో వైద్య శిబిరం

ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శుక్రవారం న్యూరో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరలో బ్రెయిన్ స్ట్రోక్, నరాల సమస్యలు, వెన్నెముక సమస్యలు, తలనొప్పి, పక్షవాతం, నడుము నొప్పి, చిన్నపిల్లలకు మానసిక వైకల్యం మొదలగు రోగాలను నిర్ధారించే వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే న్యూరో మెడిసిన్‌కు సంబంధించిన చికిత్సలు ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఓపి బ్లాక్ నందు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలి కోరారు.

ఉచిత వైద్య పరీక్షలు

ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ నిర్ధారించేందుకు ఈ ఈ జి, అవసరమైన వారికి సిటీ స్కాన్‌ను ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే అవసరమైన రక్త పరీక్షలను, వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విజయనగరం: స్థానిక ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. గోదాములకు వేసిన సీళ్లను, సిసి కెమేరాల ద్వారా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాములవద్ద భద్రతను పటిష్టం చేయాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్డి అనిత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకర్, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ బాలాజి ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

"కాలేజీ నుండి ప్రపంచ స్థాయికి నాయకత్వ ప్రయాణం"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): SJC ఆలుమ్ని స్పీక్ సిరీస్‌లో భాగంగా యువ జోస్టెన్స్‌కు "కాలేజ్ నుండి ప్రపంచ స్థాయికి నాయకత్వ ప్రయాణం" అనే అంశంపై గ్లోబల్ చీఫ్ పీపుల్ ఆఫీసర్, DENTONS నీలిమ పాలడుగు ప్రసంగించారు. 1994 బిఏ విద్యార్థిని నీలిమ కళాశాలలో తన ప్రయాణాన్ని మరియు కళాశాల నుండి తెలుగు తరగతులు లేదా NCC లేదా సాహిత్యం లేదా క్రీడలు ఆడటం వంటి ప్రతి నైపుణ్యం మరియు సామర్థ్యాలను చాలా చక్కగా వివరించింది. 1993-94లో స్టూడెంట్ కౌన్సిల్ అధ్యక్షురాలిగా, ఆమె తన బృందం స్పందనతో కలిసి ఇతర కార్యక్రమాలతోపాటు భూకంప బాధితుల కోసం భారీ నిధుల సేకరణ ప్రచారాన్ని నిర్వహించింది.ఆ తర్వాత ఆమె గత 20 ఏళ్లుగా కార్పొరేట్ రంగంలో పనిచేస్తున్న కొన్ని ప్రధాన అంశాలను స్పృశించింది. దీని తర్వాత చాలా తెలివైన మరియు ఆసక్తికరమైన క్యూ & ఎ సెషన్ జరిగింది, దీనిలో దాదాపు 30 మంది విద్యార్థులు ఆమెను వ్యక్తిగత నుండి వృత్తిపరమైన విభిన్న ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఆమె విజయాలు మరియు వృత్తిపరమైన ప్రొఫైల్‌కు విస్తృతం చెందారు మరియు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రశ్నలు అడిగే విధానం పట్ల ఆమె చాలా సంతోషించారు. ఆమె వెంట ఆమె సోదరుడు రానా ఉప్పలపాటి కూడా ఉన్నారు. ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రైజ్ తన అల్మా మేటర్‌ను సందర్శించినందుకు నీలిమాకు ఆమె అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌జెసిడబ్ల్యూ పూర్వ విద్యార్థుల సంఘం కూడా ఆమెను సత్కరించింది. కామర్స్ & మేనేజ్‌మెంట్ హెడ్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఎస్ జ్యోతి ధన్యవాదాలతో సెషన్ ముగిసింది. పూర్వ ఏఆరేఓ మరియు ఆఫీస్ మేనేజ్‌మెంట్ హెచ్‌ఓడి రమణి ధనరాజ్ ఆమెను ప్రేక్షకులకు పరిచయం చేశారు. డాక్టర్ హరిణి, ప్రమీల పాల్గొన్నారు.

పురాణాల్లో పవన్‌ను పోల్చాలంటే ఆ పాత్ర ఒక్కటే సరిపోతుంది: పేర్ని నాని

తాడేపల్లిగూడెం సభలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. కురుక్షేత్ర యుద్ధంలో కర్ణుడి రథ సారథిగా వ్యవహరించిన శల్యుడితో పవన్ కల్యాణ్‌ను పోల్చారు. పవన్ కల్యాణ్ తనను తాను వాసుదేవుడితో పోల్చుకుంటున్నాడని, కానీ ఆయనను ఎవరితోనైనా పోల్చాలంటే పురాణాల్లో శల్యుడి పాత్ర ఒక్కటే సరిపోతుందని వ్యంగ్యం ప్రదర్శించారు. శల్యుడి తరహాలోనే పవన్ పార్టీని, పార్టీ నేతలను నిర్వీర్యం చేసేందుకు పూనుకున్నాడని పేర్ని నాని ఆరోపించారు.

కనీసం చంద్రబాబు నిన్నటి సభలో పవన్‌ను పొగుడుతూ ఒక్క మాట కూడా చెప్పలేదని, కానీ పవన్ మాత్రం చంద్రబాబు కోసం నాలుక మడతేశాడని పేర్ని నాని విమర్శించారు. తాడేపల్లిగూడెం సభలో పవన్ చెప్పినవన్నీ సొల్లు మాటలేనని అన్నారు. చంద్రబాబు పల్లకీ మోయడమే పవన్ కల్యాణ్ పని అని వ్యాఖ్యానించారు. నిన్నటి సభలో పవన్ సినిమా వాల్తు రాసిచ్చిన స్క్రిప్టునే చదివారని, సినిమా డైలాగులు బట్టీ కొట్టి వచ్చారని పేర్ని నాని విమర్శించారు.

నువ్వు 24 తీసుకుంటావో, 4 తీసుకుంటావో, లేక 2 సీట్లు తీసుకుంటావో మాకెందుకు బాధ? జగన్ వద్ద బేరాలు ఉండవమ్మా పవన్ కల్యాణ్‌కు చేతనైంది చేసుకోవచ్చు అని వ్యాఖ్యానించారు. సీఎం జగన్ గురించి టన్నుల కొద్ది సమాచారం ఉందంటున్న పవన్ ఎందుకు బయటపెట్ట లేకపోతున్నారని పేర్ని నాని ప్రశ్నించారు.

ధర్మశ్రీని గెలిపించడమే మా లక్ష్యం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ నేనున్నానంటూ ప్రతి ఒక్కరికి భరోసా ఇస్తూ అందర్నీ ఆదరిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తోనే మా ప్రయాణం కొనసాగుతుందని, ఆయన గెలుపే లక్ష్యమని రావికమతం మండల వైసీపీ శ్రేణులంతా ముక్తకంఠంతో స్పష్టం చేశారు. గురువారం రావికమతంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి నాయుడు, ఎంపీపీ రాజు, సచివాలయ కన్వీనర్ జగన్నాధరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జి సత్యదేవ్, తదితరులు మాట్లాడారు.

ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత, సమన్వయం పుండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అధికారులు ఎన్నికల విధుల నిర్వహణలో నిబద్ధత, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల శిక్షకులు పొర సరపరాల జిల్లా మేనేజర్ పి. జయంతి చెప్పారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లాలోని అధికారులకు నిర్వహించిన శిక్షణా తరగతులలో ఆమె మాట్లాడుతూ చిన్న పొరపాటుకు కూడా అవకాశమీయకుండా పూర్తి పారదర్శకంగా పని చేయాలన్నారు. వారికి కేటాయించిన విధులు గూర్చి క్షుణ్ణమైన అవగాహన కలిగి వుండాలన్నారు. అసెంబ్లీ స్థాయి మోనటరింగ్ టీమ్, వీడియో వీవింగ్, వీడియో సర్వేలెన్స్, స్టేటస్ సర్వేలెన్స్, అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎమ్.సి.సి. టీమ్స్, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీసు అధికారులు తమకు అప్పగించిన విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. నియమ నిబంధనలను పూర్తిగా ఆకలింపు చేసుకోవాలన్నారు. సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కీలకమైన ఎన్నికల నిర్వహణను చేపట్టడం గర్వంగా భావించాలన్నారు. అనంతరం డి.ఏ.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలలో నియమింపబడిన అధికారులకు విధి నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డిప్యూటీ తహసిల్దార్ సురేష శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు యాంటీ ఫైలేరియా మందులు - 28 మంది చిన్నారులకు అస్వస్థత

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ పాఠశాలలో దారుణం చోటు చేసుకుంది. ఫైలేరియా రాకుండా ఉండేందుకు ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు యాంటీ ఫైలేరియా మందులు ఇచ్చారు. అయితే అవే వారిని ఆస్పత్రిలో పడేసేలా చేశాయి. యాంటీ ఫైలేరియా మందులు తీసుకున్న చిన్నారుల్లో 28 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, కీళ్ల నొప్పులతో పదుల సంఖ్యలో ఇబ్బంది పడుతూ టీచర్లకు సమాచారం అందించడంతో వారు చిన్నారులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారులకు చికిత్స జరుగుతోందని, ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేదని చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఆమేఠీలోని ఉద్వాలో ఉన్న ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం కొందరు ఆరోగ్య సిబ్బంది వెళ్లారు. అక్కడ ఉన్న విద్యార్థులకు యాంటీ ఫైలేరియా మందులు, నులి పురుగుల నివారణ మాత్రలు ఇచ్చారు. అయితే ఆ మందులు తీసుకున్న విద్యార్థులు అప్పుడు బాగానే ఉన్నారు. అయితే ఇంటికి వెళ్లి బుధవారం మళ్లీ తిరిగి స్కూలుకు వచ్చారు. అయితే ఆ తర్వాతే అసలు ట్విస్ట్ ఎదురైంది. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగింది. పాఠశాలలోని కొందరు విద్యార్థులు జ్వరం, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు ఉన్నాయని టీచర్లు, ప్రిన్సిపల్‌కు ఫిర్యాదులు చేశారు.

పాఠశాలలోని విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో వెంటనే అప్రమత్తమైన స్కూలు యాజమాన్యం.. వారిని హుటాహుటిన దగ్గర్లో ఉన్న పురుల్‌గంజ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. వారికి ప్రస్తుతం డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స జరుగుతోందని ప్రిన్సిపల్ గిరీష్ కుమార్ వెల్లడించారు. ఇప్పటివరకు 28 చిన్నారుల్లో ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పినట్లు తెలిపారు. యాంటీ ఫైలేరియా, నులి పురుగుల నివారణ మాత్రలు తీసుకుంటే జ్వరం, కీళ్ల నొప్పులు, ముఖం వాపులు వంటి లక్షణాలు ఉంటాయని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్షుమాన్ సింగ్ తెలిపారు. అయితే ఇప్పుడు ప్రస్తుతం అందరి పిల్లల పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు.

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి నిర్మూలనలో భాగంగా చిన్నారులకు మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉదయం కొంతమంది పిల్లలకు జ్వరం, మరికొందరికి మోకాళ్లు, కాళ్లలో నొప్పి వచ్చినట్లు సమాచారం అందిందని కుమార్ తెలిపారు.

దీంతో వెంటనే ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తమై పిల్లలందరినీ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించినట్లు తెలిపారు. చిన్న పిల్లలు అస్వస్థతకు గురై అస్వస్థత పాలు కావడంతో వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రులకు తరలివచ్చి పిల్లల క్షేమ సమాచారం తెలుసుకున్నారు.

పుష్పశ్రీవాణి నమ్మకం ఏంటి - జగన్‌కు ఎలక్షన్ గిఫ్ట్

ఏపీలో ఎన్నికల్లో హోరా హోరీ పోరు కొనసాగుతోంది. వైసీపీ - కూటమి మధ్య కీలక నియోజకవర్గాల్లో పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. జగన్ వై నాట్ 175 అంటూ ప్రతి చోట గెలవాలని నిర్దేశించారు. టీడీపీ, జనసేన పొత్తుతో ముందుకు వెళ్తున్నాయి. తాను అమలు చేస్తున్న సంక్షేమం, సామాజిక న్యాయం తనకు అధికారం అప్పగిస్తాయనేది జగన్ నమ్మకం. అందులో భాగంగా కురుపాం నియోజకవర్గంలో మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి ఈ సారి గెలుపు మాత్రమే అంతకు మించి అంటూ సవాల్ చేస్తున్నారు.

గురి పెట్టిన జగన్ : సీఎం జగన్ ఈ సారి ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను మరోసారి క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్క కొండెపి మినహా అన్ని ఎస్సీ, ఎస్టి నియోజకవర్గాలను గెలుచుకున్నారు. ఎస్టి వర్గం నుంచి జగన్ తన తొలి కేబినెట్‌లో పుష్పశ్రీవాణికి డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. నియోజకవర్గం ఏర్పడిన తరువాత 2014, 2019 ఎన్నికల్లో పుష్పశ్రీవాణి రెండు సార్లు గెలిచి నియోజకవర్గంలో తన పట్టు నిరూపించుకున్నారు. ఈ సారి హ్యాట్రిక్‌తో పాటుగా నియోజకవర్గంతో రికార్డు మెజార్టీ సాధించాలని టార్గెట్‌గా డిసైడ్ అయ్యారు. సీఎం జగన్ తన మీద ఉంచిన నమ్మకానికి భారీ మెజార్టీతో గెలిచి గిఫ్ట్‌గా ఇస్తానని ధీమాగా చెబుతున్నారు. కురుపాంలో పుష్పశ్రీవాణికి పూర్తి సానుకూలత కనిపిస్తోంది.

హ్యాట్రిక్ దిశగా : కురుపాం నుంచి టీడీపీ అభ్యర్థిగా టి జగదీశ్వరిని ఖరారు చేసారు. కురుపాంలో ఉన్న రాజకీయ సమీకరణాల్లో భర్త పరీక్షిత్ రాజు సహకారంతో పుష్పశ్రీవాణి ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో ముందున్నారు. జగన్ పార్టీ ఏర్పాటు సమయం నుంచి పరీక్షిత్ రాజ్ ఆయనతోనే ఉన్నారు. పరీక్షిత్ రాజుకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించారు. 2014లో తొలిసారి పోటీ చేసిన పుష్పశ్రీవాణి టీడీపీ అభ్యర్థి జగదీశ్వర్ తాట్రాజ్ పైన 19,083 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019లో మరోసారి అదే అభ్యర్థి పైన 26,602 ఓట్లతో గెలుపొంది డిప్యూటీ సీఎం అయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించారు. మరింత గిరి పుత్రులకు దగ్గరయ్యారు. పలు పథకాలు, కీలక నిర్ణయాలు అమలు చేసారు. ఇప్పుడు 2019 కంటే భారీ మెజార్టీతో గెలిచేందుకు పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలో పూర్తిగా ప్రతీ ఇంటితోనూ ఈ పదేళ్ల కాలంలో మమేకం అయ్యారు.

అనలు టార్గెట్ ఇదే : పరీక్షిత్ రాజు అటు పార్టీ అప్పగించిన కార్యక్రమాలతో పాటుగా నియోజకవర్గంలోనూ పార్టీ కేడర్ కు పెద్ద దిక్కుగా ఉన్నారు. జగనన్న నమ్మిన బంటుగా నిలిచిన పరీక్షిత్‌కు పార్లమెంటరీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలను అప్పగించటంతో ఎన్నికల్లో ప్రతీ సీటులో గెలుపు కోసం పని చేస్తున్నారు. ఎస్టీల కోసం ఈ అయిదేళ్ల కాలంలో జగన్ అమలు చేసిన నిర్ణయాలు, ప్రతీ ఇంటికి చేసిన మంచి తమకు సహకరిస్తుందని పుష్పశ్రీవాణి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇంటింటికి గడప ద్వారా ప్రతీ ఇంటికి చేరువయ్యారు. స్థానికంగా ఓటర్లతో మమేకం అవుతూ అవసరమైన సమయంలో అండగా నిలుస్తారనే గుర్తింపు ఉంది. నవ్య సంస్థలు సైతం ఏకపక్షంగా పుష్పశ్రీవాణికి అనుకూలంగా నివేదికలు ఇచ్చాయి. దీంతో, గెలుపు ఇప్పటికే ఖాయమైనా రికార్డు మెజార్టీనే లక్ష్యంగా పుష్పశ్రీవాణి అడుగులు వేస్తున్నారు.

పేడాడ రమణి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం ఎండాడ లా కాలేజ్ రోడ్డులో శ్రీరామ్ పనోరమా హిల్స్ పక్కన ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్చి 4న మధ్యాహ్నం 3:00 గంటలకు (R&B జంక్షన్, మాధవధారలో డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో జరగబోయే ఉత్తరాంధ్ర మహిళా దినోత్సవ వేడుకలు సంబంధించి ఏర్పాట్ల పైన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణికుమారి మాట్లాడుతూ మహిళా దినోత్సవం వేడుకలు వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర రీజనల్ కో - ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్య శాఖల మంత్రి విడదల రజని, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్, శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, నగర మేయర్, జిల్లా పరిషత్ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్ సమన్వయ కర్త, పార్లమెంట్ పరిశీలకులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, సమన్వయకర్తలు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ సభ్యులు రాజేశ్వరి, శ్రీదేవి, సాగరిక, రాధా యువశ్రీ, లక్ష్మీ రామ లక్ష్మి, సుశీల, గాయత్రి, మల్లేశ్వరి, భాను, జిల్లా మహిళా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో అస్కా సంస్థ ఎంఓయూ

యువత సంక్షేమం ప్రధానంగా కార్యక్రమాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ప్రముఖ ఎన్‌జిఓ సంస్థ ఆప్ సబ్ కి ఆవాజ్ (అస్కా) సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ ఏసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, అస్కా అధ్యక్షుడు శివ వడ్లమూడిలు సంతకాలు చేసారు. కార్యక్రమంలో ఏయూ ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, అస్కా సంస్థ సహ వ్యవస్థాపకుడు, జనరల్ సెక్రటరీ బి.కిరణ్ కుమార్, ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ఒప్పందంలో భాగంగా యువతను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపయుక్తంగా నిలిచే కార్యక్రమాలను ఏయూ సహకారంతో అస్కా సంస్థ నిర్వహిస్తుంది. స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహణ, రక్తహీనతపై అవగాహన కల్పించడం, హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి వ్యాధుల పట్ల అవహాహన, ప్రత్యేకంగా దివ్యాంగ యువతకు అవసరమైన సహాయాన్ని అందించే దిశగా పనిచేస్తుంది. యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ, ఉన్నత అవకాశాలను అందుకోవడానికి మార్గదర్శకం, స్ఫూర్తిదాయక సదస్సులు, వ్యక్తిత్వ వికాస సదస్సులు, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు, విదేశీ విద్యపై అవగాహన, మాక్ ఇంటర్వ్యూ ట్రైనింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

13.75 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం

మాడుగుల, (విశాఖ సమాచారమ్): మాడుగుల ప్రజల యాతనలు తెలిసిన వాయకుడు కాబట్టే డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అవకాశం కల్పించుకుని మరి ప్రజల అవసరాలు తీరుస్తున్నారని ప్రజానీకం నీరాజనాలు పలికారు.

తాచేరు నది పై వంతెనకోట్ల కాలం నాటి నుండి కలగానే మిగిలిన తాచేరునదిపై వంతెన ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకొనుంది, 3.40 కోట్ల రూపాయల ఏఎంజిఎన్ నైధులతో మాడుగుల నుండి సాగరం కాలనీ దారిలో వెళ్లే 1.5 కి. మీ పాడవున వంతెన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శంఖుస్థాపన చేశారు. నిర్మించనున్న ఈ వంతెన ద్వారా 20 గ్రామల ప్రజలకు రాకపోకలకు ఆటంకం లేకుండా

ఉండనుందని, ప్రజల అవసరాలు తెలుసుకుని ఎన్నడూ లేని విధంగా పల్లె ప్రగతి పథంలో నడిపేందుకు కంకణం కట్టుకున్న మంత్రి సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నదిపై వంతెన నిర్మాణ పనులను మంత్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారికి సూచన చేశారు. ఈ నిర్మాణంలో పనిచేసే కార్మికులకు మేమున్నామని, అండగా నిలిచి, గ్రామస్తులందరూ తోడుగా నడవాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

వి.మాడుగుల గ్రామంలో 9.92 కోట్ల రూపాయల నిధులతో ప్రతి ఇంటికి కుళాయిలను, తాటిపర్తి గ్రామంలో 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, ఆవరణ మొక్కలను నాటారు. సాగరం గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాజారాం, మండల పార్టీ అధ్యక్షులు రామ ధర్మాజు, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులకు 30% మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, 12వ పి.ఆర్.సిని 2023 జూలై నుండి అమలుపరచాలని ఏపిటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన ఈరోజు శ్రీకాకుళం తహసీల్దార్ కార్యాలయం ముందు ఏపిటిఎఫ్ నిర్వహించిన ధర్నా శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని, ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసి రకరకాల ఇతర పనులతో ఇతర పనులలోకి నెట్టివేసి వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏపీటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్లో తిరిగి ప్రవేశపెట్టిన అప్రెంటిస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని పెండింగ్‌లో ఉన్న రెండు డిఏలను వెంటనే విడుదల చేయాలని, పాత డీఏ బాకీలను 12వ పి.ఆర్.సి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ పాఠశాలల మనుగడకు గొడ్డలిపెట్టుగా మారిన 117 జీవో రద్దు చేయాలని అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 70 నుండి 75 ఏళ్ల మధ్య ఉన్న వయస్కులకు 10%, 75 నుండి 80 ఏళ్ల వయస్కులకు 15% చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీకాకుళం వారికి సమస్యలతో కూడిన మెమోరాండంను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గార మండల శాఖ అధ్యక్షులు జి.గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వై సి హెచ్ త్రినాథ రావు, ఎచ్చెర్ల మండల శాఖ అధ్యక్షులు కే మురళీధరరావు మరియు కె.గురు మోహన్ పట్నాయక్, బివి కే గుప్తా, కె శ్రీనివాస రావు, వాకలపురి వెంకటరావు, జగన్నాథ రావు, పసిడిమొగ్గ మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఓటర్లందరూ ఓట్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఓటర్లందరూ ఓట్ యాప్‌ను తమ మొబైల్ ఫోన్, కంప్యూటర్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకోవడం, యాప్ ద్వారా తమ ఓటును పరిశీలించడంపై ఓటరు సంఖ్యను తెలుసుకోవడం అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎపిక్ కార్డును కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా తమవంతు సహకారం అందించాలన్నారు. ఎన్నికల నామినేషన్ దఖలు చివరిరోజుకు 10 రోజుల ముందు వరకు ఓటు నమోదు చేసుకోవచ్చున్నారు. ఓటర్ల నమోదు విషయమై వివిధ వార్తా పత్రికలలో వచ్చిన 26 ప్రతికూల వార్తల విషయాలను పరిశీలించి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశరలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. కె.రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కొల్లి రావు (ఆమ్ ఆద్మీ), పి.నాగేశ్వరరావు (బి.జె.పి.), ఆర్.నాగేశ్వర రావు (సి.పి.యం.) తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై దృష్టి పెట్టండి

విజయనగరం: ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభపరిచే చర్యలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. పెద్ద ఎత్తున జరిగే నగదు బదిలీ, వివిధ రకాల వస్తువులు, వస్త్రాల అక్రమ రవాణాపై నిఘా పెట్టాలని సూచించారు. జిల్లా స్థాయి విజిలెన్స్, ఇఎస్ఎంఎస్ (ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) నోడల్ ఆఫీసర్ల సమావేశాన్ని కలెక్టర్ తన ఛాంబర్‌లో గురువారం నిర్వహించారు. ముందుగా ఆయా నోడల్ అధికారుల విధులను, శాఖాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో అన్ని రకాల ప్రలోభాలను అరికట్టాలని ఆదేశించారు. నగదు, మద్యం, వివిధ రకాల పరికరాలు, వస్తువులు, వస్త్రాలు, అభరణాల అక్రమ రవాణాపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ వచ్చేవరకు ఆగకుండా ఇప్పటినుంచే ఆయా శాఖలు దృష్టి సారించాలని సూచించారు. వినూత్న పద్ధతుల్లో అక్రమంగా రవాణా చేసే అవకాశం ఉందని, వాటిని కూడా ముందుగానే పసిగట్టి నియంత్రించాలని అన్నారు. బ్యాంకుల్లో రూ.2లక్షల దాటిన నగదు లావాదేవీలపై ఖాతాదారులు వివరాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఎటిఎంలకు, బ్యాంకులకు నగదును తరలించే టప్పుడు, ఆ నగదుకు ప్రత్యేక క్యుఆర్ కోడ్‌ను కేటాయించే కొత్త విధానం త్వరలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

ఓటర్లను ప్రలోభపెట్టే అన్ని రకాల చర్యలను పూర్తిగా నిరోధించడానికి, అక్రమ రవాణాను, నగదు బదిలీని కట్టుదిట్టంగా అరికడితేనే సాధ్యపడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సుమారు రూ.777 కోట్ల విలువైన నగదు, మద్యం, వస్తువులను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రాజస్తాన్ ఎన్నికల్లో సుమారు రూ.700 కోట్లు, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో రూ.300 కోట్ల విలువైన నగదు, మద్యం, వస్తువులను సీజ్ చేశారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో వ్యవహరిస్తూ, కట్టుదిట్టంగా మద్యం, వస్తువుల అక్రమ రవాణా, నగదు బదిలీలను పూర్తిగా నిరోధించాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, నోడల్ ఆఫీసర్లు ఎఎస్‌పి అస్మా పర్హీన్, ఎన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ ఎన్.రేణుకాదేవి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ బి.శ్రీనాధుడు, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటిండెంట్ డివిజి రాజు, సిజిఎస్‌టి సూపరింటిండెంట్ ఎఎస్ఎల్ శర్మ, ఎస్‌జిఎస్‌టి సూపరింటిండెంట్ పిబి వల్లి, ఎఫ్ఆర్ఓ బి.అప్పలరాజు, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ అఖిలేష్ కుమార్, ఎలక్షన్ సూపరింటిండెంట్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైఎస్సార్‌సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయని, నిన్న జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లి గూడెం సభను చూసి తాడేపల్లి పాలెస్ దద్దరిల్లిందని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని, టీడీపీ జనసేన చేతులు కలిపిందని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదు, 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపామని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇదని నాగ జగదీష్ అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని, టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు ఐదు రూపాయలతో భోజనం పెడితే జగన్ మోహన్ రెడ్డి వాటిని మూయించారని నాగ జగదీష్ మండిపడ్డారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ స్లేయర్ హనుమ విహారి పారిపోయాడని, వై నాట్ 175 అంటున్న జగన్‌కు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నామని ఆయన ఏం సాధించారని? జాబ్ క్యాలెండర్ ఎక్కడ?, డీఎస్సీ ఎక్కడ?, ఉచిత ఇసుక ఎక్కడ నీ నాగ జగదీష్ ప్రశ్నించారు. వైనాట్ పులివెందుల? పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదని ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6ని ప్రవేశపెట్టారని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉందని, ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తామని టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్ అవుతుందని అన్నారు.

వైభవంగా శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్తమావాస్య పందిరి రాట మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని పందిరిరాట మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ మండపంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొణతాల మురళీకృష్ణ దంపతులు, ముఖ్యఅతిథి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయ కర్త మలసాల భరత్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకరామ రాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పలు వార్డు ఇన్చార్జులు దేవాలయాల చైర్మన్లు, ఆలయ పాలకవర్గ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రిలో గిరిజనుల వైద్యానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు కోసం ప్రయత్నిస్తా : డా॥ శంకరరావు

విజయనగరం: వైద్యం కోసం గిరిజనులు చేరిన వెంటనే వారికి మెరుగైన సత్వర సేవలు అందించేందుకు వీలుగా స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి సూచిస్తానని రాష్ట్ర షెడ్యూల్డు తెగల కమిషన్ చైర్మన్ డా॥ డి.వి.జి.శంకరరావు చెప్పారు. ఈ సెల్ ఏర్పాటు ద్వారా ప్రత్యేక వైద్య(రెఫరల్) సేవలు పొందేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే గిరిజనులకు సత్వర వైద్యసేవలు అందడంతో పాటు వారికి అందించే వైద్యసేవలపై ప్రత్యేక శ్రద్ధ వహించే అవకాశం వుంటుందన్నారు. ఈ సెల్‌లో గిరిజనులు వివిధ వైద్య అవసరాల కోసం నమోదైనపుడు వారు ఎలాంటి వ్యాధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారో తెలుసుకొని వాటిని నివారించడం కోసం ముందస్తు చర్యలు చేపట్టే అవకాశం కూడా ఏర్పడుతుందన్నారు. విశాఖపట్నంలోనూ, పార్వతీపురం ఆసుపత్రిలోనూ ఇటువంటి సెల్‌లు ఏర్పాటు చేశారని, వీటివల్ల మంచి ఫలితాలు ఉంటున్నాయని చెప్పారు.

సాలూరు మండలం విజయరాంపురం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పెళ్లి వ్యాన్ బోల్తాపడిన ఘటనలో గాయపడి స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తొమ్మిది మంది గిరిజనులను ఎస్.టి.కమిషన్ చైర్మన్ గురువారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న గిరిజనుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సహాయం గురించి తెలుసుకోవడంతో పాటు అక్కడి వైద్యులతో మాట్లాడి ప్రమాద బాధితులకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రమాద బాధితులందరికీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. బాధితులకు మరింత వైద్యసేవలు అందించేలా ఐటిడిఏ, ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామన్నారు.

అనంతరం ఎస్.టి.కమిషన్ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ పలు జిల్లాల్లో గిరిజన విద్యార్థుల మరణాలు ఇటీవలి కాలంలో వరుసగా సంభవిస్తున్నాయని, తాను కూడా పలు ప్రాంతాలను సందర్శించానని చెప్పారు. అయితే ఈ మరణాలన్నీ ఒకే కారణంతో జరగడం లేదని, వేర్వేరు కారణాలతో సంభవిస్తున్నట్టు తెలుస్తోందని చెప్పారు. గిరిజన విద్యార్థుల మరణాలకు కారణాలను తెలుసుకొని వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా నివారించేందుకు వైద్య నిపుణులు, విద్యా రంగ నిపుణులతో కమిటీ వేసి సమగ్ర అధ్యయనం జరిపించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరనున్నట్టు చెప్పారు. దీనివల్ల దీర్ఘకాలిక ఫలితాలు ఉంటాయన్నారు. ఈ పర్యటనలో ఆర్.ఎం.ఓ. డా॥సురేష్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం హెచ్.ఓ.డి. డా॥అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మరిడిమాంబ అమ్మవారి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి బండారు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ పంచాయతీ బొట్టవానిపాలెం గ్రామ ఆరాధ్య దైవం శ్రీ మరిడి మాంబ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణమూర్తి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి అట్టా సన్యాసి అప్పారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, ఇందల కొండల రావు, సురాడ బంగార్రాజు, సారిపల్లి జోగి నాయుడు, పైలా చిన్న ఆక్కు నాయుడు కారుకొండ కొండయ్య, మొల్లి గంగాధర, నరేష్, నంబారీ రమణ, సారిపల్లి ఆనంద్, పక్కుర్తు సన్యాసి రావు, మొల్లి అప్పలరాజు, మొల్లి సన్యాసిరావు, మొల్లి శ్రీను, మొల్లి నాగేష్ మరియు టీడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Sugar Free Fitearly

నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ

थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

రైల్వే అండర్ పాస్ ఏర్పాటు ఘనత వైసిపిదే

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి తొలి మహిళా పార్లమెంటు సభ్యురాలుగా మీ ఆశీస్సులతో గెలిచిన తర్వాత నా యొక్క డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రైల్వే మినిస్టర్‌తో, చైర్మన్‌తో, జోనల్ లెవెల్ మీటింగ్స్ కండక్ట్ చేసి ఒక ప్రత్యేకమైన అవసరంగా దృష్టి పెట్టి మండలంలోని సత్యనారాయణపురం మూలపేట రైల్వే అండర్ పాస్ సాధించుకోగలిగాం అని ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి తెలిపారు. గతంలో ఈ రైల్వే అండర్ పాస్ ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేని పరిస్థితి అని అన్నారు. మూలపేట సత్యనారాయణ పురంలో ముఖ్యంగా రైల్వే అండర్ పాస్ అవతల చాలా కుటుంబాలను నివసిస్తున్నాయి. ఏదైనా హెల్త్ ఎమర్జెన్సీస్ గాని హాస్పిటల్ ఎమర్జెన్సీస్ గాని హార్ట్ ఎటాక్ పక్షవాతం లాంటి ఏదైనా సరే ఎమర్జెన్సీ వచ్చినప్పుడు అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి అక్కడ ఉండడం చాలా దురదృష్టకరం. అదే విధంగా రైల్వే అండర్ పాస్ హైట్ పెంచడానికి కూడా రైల్వే పర్మిషన్స్ లేకపోవడం వలన అక్కడ పర్మిషన్ ఇవ్వడం కుదరదని రైల్వే డిపార్ట్మెంట్ కరాఖండిగా చెప్పినప్పటికీ కూడా అధికారుల్ని ఆ స్థానిక ప్రదేశానికి తీసుకెళ్లి సమస్యను వివరించి దాని పరిష్కారం దిశగా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

అదేవిధంగా లంకెలపాలెం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ కూడా కిందన రోడ్డు క్లోజ్ చేయడం, రైల్వే గేట్ క్లోజ్ చేయడం వలన ప్రజలు అనకాపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు, వ్యాపారస్తులు, రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం ఆ సమస్య పరిష్కరించాము అన్నారు. మనం ఆర్యుబి పరిష్కారం దిశగా ప్రయత్నం చేసాము అని అన్నారు. ఏదేమైనప్పటికీ గతంలో స్టేట్ ఫండ్స్ ఖచ్చితంగా పెడితే రైల్వే ద్వారా పని త్వరతగతిన పూర్తవుతుంది అని చెప్పినప్పటికీ కూడా ప్రస్తుతం పూర్తిగా రైల్వే డిపార్ట్మెంట్ స్టేట్‌తో సంబంధం లేకుండా 11 కోట్లు పెట్టి లంకెలపాలెం మరియు సత్యనారాయణ పురం రైల్వే అండర్ పాస్ ఆర్ యు బీ లు కంప్లీట్ చేయడం అనేది వైయస్సార్‌పీ సక్సెస్‌గా తెలియజేశారు.

ఇప్పటివరకు పక్కనుండి హేళనగా మాట్లాడిన ప్రతిపక్షాలు మాటలని వెనక్కి తీసుకోవాలని తెలియజేశారు.

గాజువాక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గాజువాక ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 6వ జోన్ గాజువాకలోని 64, 66, 67 వార్డుల పరిధిలోని సుమారు రూ. 228.49 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీలకు అతీతంగా నగరములో ప్రతి జోన్‌లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, గాజువాక ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని అందుకు గాజువాక ప్రాంతానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. 64వ వార్డు పరిధిలో యాత పాలెం, గుడ్డివానిపాలెం, దెబ్బపాలెం, యారాడ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 79.92 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువులు, సిసి ప్లాటిఫామ్, కల్వర్టుల నిర్మాణానికి, 66వ వార్డులోని కైలాస నగర్‌లో సుమారు రూ. 49.90 లక్షల వ్యయంతో ఏఆర్‌సిసి రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి, 67వ వార్డులోని పెంటయ్య నగర్, సాయిరాం నగర్, జోగువానిపాలెం తదితర ప్రాంతాలలో సుమారు రూ. 98.67 లక్షల వ్యయంతో సి సి మెట్టు మార్గం, రోడ్లు, కాలువలు, కల్వర్టులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక పారిశ్రామిక ప్రాంతమైనందున ఎక్కడ ప్రజలు అనేక ప్రాంతాల నుండి వచ్చి జీవనోపాధి పొందుతున్నారని, వారికి కనీస మౌలిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వ సారథ్యంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గాజువాక అభివృద్ధి కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో పాటు కార్పొరేటర్లు దల్లి గోవిందరాపు, ఇమ్రాన్ మహ్మద్, పల్లా శ్రీనివాస్, గాజువాక వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త ఉరుకూటి చందు, డి సి యం ఐ చైర్‌పర్సన్ దన్నేతి, ఇతర వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సీతారామస్వామి ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో అతి పురాతనమైన ఆలయమైన శ్రీ కోదండ రామాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు.

38వ వార్డు వైసిపి అధ్యక్షుడు సంకాబత్తుల సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ ఉమా మహేశ్వర రావు, టి.ఎల్.పి లీడర్ బెహరా వెంకటరత్నం, ఆధ్వర్యంలో ఈవో సీతిమ & ఇన్స్పెక్టర్ పసంత్ కుమార్ సమక్షంలో ముందుగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కోసూరు వాసు, వల్లి శ్రీనివాసరావు, కాకి పద్మ, నసపల రోహిణి, టి.లక్ష్మి, సీల దేవి సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపికి వెన్నుముకగా నిలిచే విశ్వ బ్రాహ్మణులు నలుగురికి చైర్మన్ పదవులు ఇచ్చామన్నారు.

శ్రీ జగన్నాధస్వామి ఆలయానికి మారోజు శ్రీనివాస్, ఎంబర్ మన్నార్ ఆలయానికి బేకి ప్రసాద్, గరుడ జగన్నాయకులు చొల్లేటి కడియం ప్రసాద్ ప్రస్తుతం కోసూరు వాసులకు చైర్మన్‌లుగా నియమితులయ్యారని వెల్లడించారు. భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇక్కడి రామాలయ ప్రతిష్టను కూడా మరింత పెంచాలన్నారు. విశ్వబ్రాహ్మణులు అధికంగా ఉండే ప్రాంతం కాబట్టి వారికే చైర్మన్‌గా అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. పవిత్రమైన శ్రీ రామాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులందరూ స్వామివారిని నిండు మనసుతో ఆరాధించి మరో 30ఏళ్లు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవాలన్నారు. చైర్మన్ కోసూరి వాసు మాట్లాడుతూ ఇక్కడి విశ్వ బ్రాహ్మణ కుటుంబాలకే అండగా నిలిచింది వాసుపల్లి మాత్రమేనన్నారు. ఎంతోమంది నాయకులను చూస్తామని, కానీ వారిలో మంచి మనస్తత్వం కలిగిన ఎమ్మెల్యే వాసుపల్లి అని, పేదల ఇంటికి వెళ్లి సొంత నిధులతో సహాయ మందించే గొప్ప మనసు అన్నారు. అటువంటి నాయకుడు తమ నియోజక వర్గంలో ఉండడం అదృష్టమన్నారు. విశ్వ బ్రాహ్మణులకు ఉన్నతమైన గుర్తింపు నిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్దల సలహాలతో అందరితో కలిసి సమన్వయంతో పనిచేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు వల్లి శ్రీనివాసరావు, కాకి పద్మ, నసపల రోహిణి, టి.లక్ష్మి, సీలదేవిలకు కండువా వేసి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు నసపల రవీంద్ర దంపతులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు సీతారాముల చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో మాజీ కార్పొరేటర్ ఉమా, దక్షిణ నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ పరికరాల ప్రదర్శనను తిలకించిన రిజిస్ట్రార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన వివిధ మానసిక పరీక్షల పరికరాల ప్రదర్శను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ గురువారం ఉదయం సందర్శించారు. నేషనల్ సైన్స్‌డేని పురస్కరించుకుని విభాగంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ మానసిక సమస్యలను గుర్తించడానికి, వ్యక్తి సైకాలజీని తెలుసుకోవడానికి ఉపయోగించే సాంకేతిక పద్ధతులు, విధానాలను విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు వివరించారు. పెద్ద సంఖ్యలో నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు విచ్చేసి ఈ ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా విభాగం తరపున రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్‌ని సత్కరించారు.

వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు గారికి
భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న" ప్రకటించిన శుభసందర్భంగా ఆయన గురించి

నాలుగు మంచి మాటలు

కార్యక్రమం నిర్వహించబడును

సమయం : తేదీ 03-03-2024 ఆదివారం ఉదయం 11గం॥ లకు
వేదిక : దర్శిని హాల్, హోటల్ దసపల్లా, సూర్యాబాగ్, విశాఖపట్నం

ముఖ్య అతిథులు

శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు — పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ — పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
శ్రీ యొద్దగడ్డ లక్ష్మీప్రసాద్ — మాజీ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ కాణతాల రామకృష్ణ — మాజీ మంత్రివర్యులు
శ్రీ జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు — డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది (సుప్రీంకోర్ట్)
శ్రీ గీడుగు రుద్రరాజు — మాజీ శాసనమండలి సభ్యులు
ఆచార్య జి.ఎస్.ఎస్. రాజు — కులపతి, సెంచూరియన్ విశ్వవిద్యాలయం
శ్రీ ఎస్.వి. సుభాష్ — పి.వి. నరసింహారావు గారి మనుమడు
శ్రీ సీతంరాజు సుధాకర్ — మాజీ చైర్మన్, ఆం.ప్ర. బ్రాహ్మణ కార్పొరేషన్
శ్రీ కె.వి. రామమూర్తి — ప్రముఖ సీనియర్ న్యాయవాది
ఆచార్య ఎ. ప్రసన్న కుమార్ — విశ్రాంత రెక్టార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం
శ్రీ టి.ఎస్.ఆర్. ప్రసాద్ — విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
ఆచార్య డా॥ వి. వాణి — డిప్యూటీ సూపరింటెండ్, కె.జి.బి.హెచ్
శ్రీ ద్రోణంరాజు శ్రీవాత్సవ — ప్రముఖ రాజకీయ నాయకులు

అందరూ ఆహ్వానితులే

పి.వి. నారాయణ
కన్వీనర్
8885079999

కార్యక్రమం అనంతరం విందు

MODI 4 INDIA — GVL 4 VIZAG

రిజర్వేషన్ నిర్వహించబడు స్థలం యొక్క వివరాలు

మొదటి దివ్యాంగుల పోలింగ్ కేంద్రం: 87-02-2024
మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన పోలింగ్ కేంద్రం, గాంధీ కొండ, మహారాణి పేట్ పోలీస్ స్టేషన్ దగ్గర, విశాఖపట్నం

రెండవ దివ్యాంగుల పోలింగ్ కేంద్రం: 29-02-2024
ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్, మిలింద్ బ్రాంచ్ దగ్గర, విశాఖపట్నం

దేశాభివృద్ధికి మోడీజీ
విశాఖ అభివృద్ధికి ఎంపీ జీవీఎల్

మూడవ దివ్యాంగుల పోలింగ్ కేంద్రం: 02-03-2024
పూర్ణ మార్కెట్ గ్రౌండ్, తగరపువలస బంక్షెడ్ వద్ద

నాలుగవ దివ్యాంగుల పోలింగ్ కేంద్రం: 03-03-2024
మధురవాడ గ్రౌండ్, కైలాసపురం, వార్డ్ సచివాలయం వద్ద

ఐదవ దివ్యాంగుల పోలింగ్ కేంద్రం: 04-03-2024
మధురవాడ గ్రౌండ్, గోపాలపట్నం సంచి.

MODI 4 INDIA — GVL 4 VIZAG

విశాఖపట్నంలో
ఎంపీ జీవీఎల్
చొరవతో
మొట్ట మొదటిసారిగా

వయోవృద్ధులు అందరికీ చేయూత

ఈ పథకానికి ఎవరు అర్హులు?
• 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు
• ఇంటి వద్ద నుండి పోలింగ్ కేంద్రానికి రావడానికి ఇబ్బంది పడే వారు
• ఎటువంటి రవాణా సౌకర్యం లేని వారు

ఈ పథకం ఎలా పనిచేస్తుంది?
• ఓటర్ల జాబితా నుండి అర్హులైన వారిని గుర్తించడం
• వారి ఇంటి వద్దకే పోలింగ్ సిబ్బంది వెళ్లడం
• ఓటు వేసిన తర్వాత వారి ఫోటో తీసుకోవడం

ఈ పథకం ఎప్పుడు?
• 27-02-2024 నుండి 03-03-2024 వరకు

దేశాభివృద్ధికి మోడీజీ
విశాఖ అభివృద్ధికి ఎంపీ జీవీఎల్

శ్రీ జీవీఎల్ నరసింహారావు
ఎంపీ (రాజ్యసభ), విశాఖపట్నం

శ్రీ జీవీఎల్
(గుంటుపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు)
విద్యావేత్తగా, క్రీడా సంఘాల్లో,
ఏ పదవుల్లోనైనా అయన సేవలు
విశిష్ట
పరిష్కార మార్గం.

శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు రాజకీయ నైపుణ్యాలు మాత్రమే కాకుండా వ్యక్తిగత సేవలు కూడా అందించారు. ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వెంటనే ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూడా ఆయన ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఎంతో కృషి చేశారు. ఆయన ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు. ఈ హామీని నెరవేర్చడానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు. ఈ హామీని నెరవేర్చడానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు. ఈ హామీని నెరవేర్చడానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు. ఈ హామీని నెరవేర్చడానికి ఆయన ఎంతో కృషి చేశారు.

ఎందుకు విశాఖ ప్రజలు బీజేపీ ఎంపీ జీవీఎల్ గురించి చర్చిస్తున్నారు? ఎందుకంటే, ఎంపీ జీవీఎల్ విశాఖపట్నం అభివృద్ధికి గతంలో ఎవ్వరు చేయనంత కృషి చేస్తున్నారు.

1) విశాఖ వాసుల చిరకాల కోరిక విశాఖపట్నం నుండి వారణాసికి రెక్కల్‌పై ఎక్స్‌ప్రెస్ ఎంపీ జీవీఎల్ గారి కృషితో సాధ్యమైంది.

2) ఉత్తరాంధ్రలోని అనేక మెడికల్ కళాశాలకు కేంద్ర ఒపిసి (మెడికల్) రిజర్వేషన్ల సాధనకు ఎంపీ జీవీఎల్ చేస్తున్న ప్రయత్నాలు గతంలో ఎవరూ చేయలేదు.

3) జజీవల అంధ్రా యూనివర్సిటీ మైదానంలో సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా ఎంపీ జీవీఎల్ నిర్వహించడం జరిగింది.

4) జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా మైదానంలో మైగ్ సేనతో విశాఖ ఉత్సవాన్ని ఎంపీ జీవీఎల్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

5) జజీవల దివ్యాంగులకు రెండున్నర కోట్లకు పైగా విలువైన ఉచిత ఉపకరణాలను ఎంపీ జీవీఎల్ చేతులమీదుగా అందజేయడం జరిగింది.

ఇలా అనేకమైనటువంటి అభివృద్ధి మరియు సహాయక చర్యల ద్వారా విశాఖపట్నం ప్రజల శ్రేయస్సుకు పాటుపడుతున్న ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారు చేస్తున్న కృషి అభినందనీయం.

విశాఖపట్నంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి చేయూత ఇస్తున్న ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారికి ధన్యవాదాలు.

దేశాభివృద్ధికి మోడీజీ — విశాఖ అభివృద్ధికి జీవీఎల్

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676